# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 21 ఏప్రిల్, 2026 | పేజీలు : 08


## ఘనంగా బసవేశ్వరుడి జయంతి ఉత్సవాలు

### బసవేశ్వరునికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కలెక్టర్ హైమావతి



**ప్రజాపక్షం/సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా కేంద్రంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అర్బన్ మండలం పొన్నాల బైపాస్ రోడ్డు చౌరస్తా బసవేశ్వర జయంతి ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. పొన్నాల బైపాస్ రోడ్డు వద్ద బసవేశ్వర విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధంజలి ఘటించారు. ఈసందర్భంగా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ బసవేశ్వరుని సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సయ్యద్ రఫీ, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ఆలయ అభివృద్ధి పనులకు
# సిఎం శంకుస్థాపన



**ప్రజాపక్షం/భూపాలపల్లి/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర ఆలయ అభివృద్ధి పనులకు సోమవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. మేడిగడ్డ పర్యటనలో భాగంగా మంత్రులు ఉత్తమ్ కుమార్,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ తో కలిసి సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక హెలీకాప్టర్ లో సాయంత్రం 4గంటలకు కాళేశ్వరం హెలిపాడ్ కు చేరుకున్నారు. అక్కడ మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, గడ్డం వివేక్, అడ్లూరి లక్ష్మణ్, పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ, సిఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక కాన్వాయ్ ద్వారా కాళేశ్వరం ఆలయానికి చేరుకున్న సిఎం రేవంత్ రెడ్డికి ఆలయ ప్రధాన రాజగోపురం ఆలయ వర్గాలు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం సిఎం రేవంత్ రెడ్డి ఆలయ అర్చకుల వేదమంత్రోచ్చరణాల మధ్య కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారికి,శుభానంద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి ఆలయ పునరుద్ధరణ పనులకు భూమి పూజ నిర్వహించారు. రూ.198 కోట్లతో చేపట్టనున్న ఆలయ అభివృద్ధి పనులు, రూ.396 కోట్లతో నిర్మించ తలపెట్టిన నూతన బస్టాండ్ నిర్మాణం పనులకు సిఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసారు. ఈ పనులకు సంబందించిన శిలాఫలకాలను సిఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసారు. అనంతరం సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక హెలీకాప్టర్ లో మేడిగడ్డ పర్యటనకు బయలుదేరి వెళ్ళారు. సిఎం రేవంత్ కాళేశ్వరం పర్యటన సందర్భంగా పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేసారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమీషనర్ హనుమంత రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్, సర్పంచ్ మోహన్ రెడ్డి, ఆలయ పాలకమండలి సభ్యులు, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షల వాల్యువేషన్‌ను
# పరిశీలించిన కలెక్టర్




**ప్రజాపక్షం/కాజిపేట :** కాజిపేట ఫాతిమా హైస్కూల్‌లో కొనసాగుతున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షల పాత్య మూల్యాంకన (వాల్యువేషన్) ప్రక్రియను హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సోమవారం పరిశీలించారు.ఈ నెల 1వ తేదీ నుండి 23వ తేదీ వరకు నిర్వహించబడుతున్న మూల్యాంకన కార్యక్రమాన్ని పరిశీలించిన కలెక్టర్, నిర్వహణ విధానం, భద్రతా చర్యలు, పరీక్ష పత్రాల సంరక్షణ వంటి అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.మూల్యాంకనం పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. ప్రతి విద్యార్థి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, సమగ్రంగా, బాధ్యతతో పత్రాలను పరిశీలించాలని సూచించారు.ఈ మూల్యాంకన ప్రక్రియను ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన సిబ్బంది నిర్వహిస్తున్నందున, సమన్వయంతో, నిర్ణీత మార్గదర్శకాలకు అనుగుణంగా పనులను సమర్థవంతంగా కొనసాగించాలని సూచించారు. మూల్యాంకన కేంద్రంలో అవసరమైన సదుపాయాలు, పర్యవేక్షణ వ్యవస్థ, సమయపాలన వంటి అంశాలను కూడా కలెక్టర్ సమీక్షించారు. ఎటువంటి లోపాలు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి గిరిరాజ్ గౌడ్, ఎగ్జామినేషన్ అసిస్టెంట్ కమిషనర్ భువనేశ్వరి దేవి, అసిస్టెంట్ క్యాంప్ ఆఫీసర్ నెహ్రూ పాల్గొన్నారు.

## వైద్యులు, వైద్య సిబ్బంది చిత శుద్ధితో
# సేవలు అందించాలి: కలెక్టర్

**ప్రజాఫక్షం/సంగారెడ్డి:** జిల్లాలో వైద్య సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడానికి వైద్యులు ,వైద్య సిబ్బంది క్రమశిక్షణ చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సూచించారు. సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పలు కీలక సూచనలు చేశారు. ఆసుపత్రిల నిర్వహణపై పూర్తి స్థాయి పర్యవేక్షణ కొనసాగించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్, కుమార్‌కు ఆదేశించారు. ప్రతి విభాగంలో సేవల నాణ్యత రోగులకు అందుతున్న సౌరకార్యాలపై నిరంతరంగా పరిశీలన జరగాలని పేర్కొన్నారు. జిల్లాలో గుర్తించిన క్యాన్సర్ రోగుల వివరాలు సమగ్రంగా అందుబాటులో ఉంచాలని ప్రస్తుతం చికిత్స పొందుతున్న ప్రతి ఫేషంట్‌తో పోన్ ద్వారా సంప్రదింపులు జరపాలని సూచించారు. క్యాన్సర్ డే కేర్ సెంటర్‌లో అందుబాటులో ఉన్న సదుపాయాలపై వారికి పూర్తి అవగాహన కల్పించి అందరూ చికిత్స పొందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ ప్రక్రియను ఎస్సీ.ఎం విద్యార్థులకు బాద్యతలు అప్పగించాలని సూచించారు. జెరియాట్రిక్ వార్డును ఆకర్షణీయమైన థీమ్‌తో పెయింటింగ్ చేయాలని పాత బెడ్స్ ను మార్చి కొత్తవాటిని ఏర్పాటు చేయాలని అవసరమైన అన్ని వసతులు కల్పించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో ఆవుట్ పేషెంటు సేవలను (OP)లు సమర్థవంతంగా స్టిమ్ లైన్ చేయాలని రోగుల కోసం క్యూలైన్లు స్పష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోగుల ఇబ్బందులు పడకుండా సులభంగా సేవలు పొందేలా మెరుగుపరచాలని సూచించారు. డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ అమలుపై కూడా కలెక్టర్ పలు పనులు సూచనలు చేస్తూ ప్రతి రోగికి సంబందించిన పూర్తి వైద్య వివరాలు, సమగ్రంగా నమోదు కావాలని ఇది భవిష్యతులో మెరుగైన చికిత్స అందించడానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వసంత్‌రావు,డాక్టర్ అనిల్‌కుమార్, డాక్టర్ శశాంక ,డాక్టర్ కవిత , సంబందిత అదికారులు పాల్గొన్నారు.



## ఏడవ డివిజన్‌లో ఉచిత మజ్జిగ పంపిణీ

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ఏడవ డివిజన్ లోని శ్రీ బాలాంజనేయ స్వామి దేవాలయం వద్ద ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం మంద రాకేష్ ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా 10వ డివిజన్ కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు , హనుమకొండ జిల్లా మున్నూరు కాపు జిల్లా సంఘం అధ్యక్షుడు కను కుంట్ల రవికుమార్ హాజరయ్యారు. ఏడో డివిజన్ కాంగ్రెస్ నాయకులు మంద రాకేష్ పటేల్ ఆధ్వర్యంలో ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కొత్త బస్టాండ్ పద్మాక్షి రోడ్డు మచిలీ బజార్ పోయే కూడలి వద్ద చాలా హాస్పటల్ లు ఉన్నాయని, బస్టాండ్ దగ్గరలో ఉన్నా తాగేందుకు నీరు కూడా అందుబాటులో లేదని, దానిని పురస్కరించుకొని మజ్జిగ పంపిణీ ఏర్పాటు చేయడం సంతోషదాయకం అన్నారు. పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని చెప్పి తెలిపినందుకు అన్ని డివిజన్ లలో కూడా ఈ మంచినీళ్లు, మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోలు లక్ష్మణ్, శోభన్, బోయిన కుమార్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు బండారు మహేందర్ గిరి, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు కల్యాణ లక్ష్మి ఆర్థిక భరోసా

**ప్రజాపక్షం/పాలకుర్తి:** రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ఆర్థిక భరోసా అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం పాలకుర్తి, కొడకండ్ల మండలాల లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల చెక్కులను ఎమ్మెల్యే పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలుస్తూ కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల ద్వారా ఆర్థిక భారం తగ్గించేందుకు కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్పర్సన్ మంజుల భాస్కర్, తహశిల్దార్ సరస్వతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టి అధ్యక్షుడు కుమారస్వామి, నాయకులు సురేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి రిజర్వాయర్ పనులను వెంటనే పూర్తి చేయాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** పాలకుర్తి రిజర్వాయర్ పనులను వెంటనే పూర్తి చేయాలని మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలకుర్తి రిజర్వాయర్ పనులు పూర్తిగాకపోవడంతో మత్స్యకార్మికులు తీవ్రంగా నష్టపోయారని రమేష్ రాజా ఆవేధన వ్యక్తం చేశారు. స్థానిక ముదిరాజుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. కుంట భూములను రక్షించేందుకు శాటిలైట్ సర్వే ద్వారా కుంటల హద్దులను నిర్ణయించాలని, విలువైన భూములను కాపాడాలని ఆయన అన్నారు. ఈ సమవేశంలో ఆ సంఘం నాయకులు శ్రీనివాస్, యాకయ్య, సోమయ్య, యాకయ్య, కవిత, శోభన్, సోమచందర్, సోమనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సును జయప్రదం చేయండి




**ప్రజాపక్షం/కమలాపూర్:** తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో ఏప్రిల్ 30న హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించు రాష్ట్ర విద్యా సదస్సు గోడ పత్రిక, ప్రచార కరపత్రాన్ని కమలాపూర్ లో ఉపాధ్యాయులతో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ముత్యాల రఘుపతి మాట్లాడుతూ... రాష్ట్రంలో విద్యారంగం తీవ్రమైన సంక్షోభంలో ఉందన్నారు. ప్రతి సంవత్సరం రాష్ట్రంలో వందల సంఖ్యలో ప్రభుత్వ బడులు మూసివేతకు గురవుతున్నాయని, సమానమైన విద్యను అందించకుండా వివిధ రకాల పాఠశాలలను నెలకొల్పి అసమాన విద్యను అందిస్తూ పాలకవర్గాలు సమాజంలో అంతరాలు పెంచుతున్నారన్నారు. రాష్ట్రంలో అందరికి సమానమైన, నాణ్యమైన విద్య అందే విధంగా నైబర్‌హుడ్ స్కూల్స్, కామన్ స్కూల్ విద్యా విధానం ప్రవేశపెట్టాలనే ప్రత్యామ్నాయ విద్యా విధానాన్ని ఆకాంక్షిస్తూ రాష్ట్ర విద్యా సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా పాఠశాల విద్యాశాఖ సంచాలకులు డాక్టర్ నవీన్ నికోలస్ తో పాటు గౌరవ అతిథిగా తెలంగాణ ఉద్యమ జేఏసి నాయకులు ప్రొ. కోదండరాం హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాటూరి శివ ప్రసాద్, టిపిటిఎఫ్ నాయకులు నిగ్గుల బిక్షపతి, అంకతి శైలజ, సునిత, స్వప్న, కుతీజ, టీచర్లు కృష్ణ కుమార్ నాయకుడు, సదానందం, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీల పరిష్కారానికి చర్యలు



**ప్రజాపక్షం/హనుమకొండ:** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన అర్జీల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దారులతో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అదనపు జిల్లా కలెక్టర్ ఎన్. రవి వినతులను స్వీకరించారు. ప్రజలు వినతులను అందిస్తూ సమస్య గురించి కలెక్టర్, అదనపు కలెక్టర్లకు తెలియజేయగా వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులను చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, గృహనిర్మాణ, మున్సిపల్, తదితర శాఖలకు సంబంధించి 129 అర్జీలు కలెక్టర్, అదనపు కలెక్టర్లకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా వడగాలుల బారిన పడకుండా ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకునే విధంగా అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పక్షులు పశుసంపదకు కూడా నీటి వనరులు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ పరకాల ఆర్డీఓలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, జడ్పీ సీఈవో శేషాద్రి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపతులపై ప్రజలకు నమ్మకం పెంచాలి



**ప్రజాఫక్షం/సంగారెడ్డి :** రాష్ట్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి డా. క్రిస్టినా జెడ్ చొంగ్తు సోమవారం సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందదర్శించి ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగాఅన్ని విబాగాల హెడ్ ఆప్ ది డిపార్ట్‌మెంట్ డాక్టర్లతో సమావేశమై ఆయా విభాగాల పనితీరు రోగులకు అందుతున్న సేవల నాణ్యత డిజిటల్ హెల్త్ ప్రొపైల్ అమలు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిల్లో అందిస్తున్న వైద్య సేవలపై ప్రజల్లో విశ్వాసం పెంచడం అత్యంత ముఖ్యమని ఆమె పేర్కొన్నారు. ప్రతి వైద్యుడు భాద్యతతో సేవా దృక్పథంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. రోగులకు సమయానికి నాణ్యమైన చికిత్స అందించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు. డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ ప్రక్రియను వేగవంతం చేయాలని అదికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, డైరెక్టర్ ఆప్ మెడికల్, ఎడ్యుకేషన్ ,డా. నరేంద్ర కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. వసంత్ కుమార్ ,డా. అనిల్ కుమార్, వివిధ విభాగాల హెచ్ఓడీలు టీజీ ఆన్‌లైన్ బృందం, సంబందిత అదికారులు పాల్గొన్నారు.

## పుస్తకాలు ముందు తరాలకు జ్ఞాపికలు



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో చరిత్ర విభాగానికి చెందిన తాత్కాలిక అధ్యాపకుడు డాక్టర్ ఆరూరి రంజిత్ రచించిన "ఆంధ్ర ప్రదేశ్‌లో విద్యా విధానం 1956 నుండి 2014 వరకు" అనే పుస్తకాన్ని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ పుస్తకాలు సమాజానికి జ్ఞాన సంపదగా నిలుస్తాయని, భవిష్యత్ తరాలకు అవి చిరస్మరణీయ జ్ఞాపికలుగా మారుతాయని తెలిపారు. ప్రస్తుత ఆధునిక సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగా ఉపయోగంలోకి వచ్చి, గూగుల్ వంటి వనరుల ద్వారా సమాచారం సులభంగా పొందడం అలవాటుగా మారిందని పేర్కొన్నారు. అయితే పుస్తకాల ద్వారా పొందే లోతైన అవగాహన, విశ్లేషణాత్మక దృష్టి ప్రత్యేకమైనవని వివరించారు.డాక్టర్ ఆరూరి రంజిత్ రచించిన ఈ గ్రంథం 1956 నుండి 2014 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యా విధాన పరిణామాలను సమగ్రంగా ప్రతిబింబిస్తుందని, విద్యా రంగంలో మార్పులు, సంస్కరణలు, విధానాల ప్రభావం వంటి అంశాలను విశ్లేషణాత్మకంగా చర్చించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, అధ్యాపకులు డాక్టర్ బిక్షపతి, డాక్టర్ ఆర్. ఆది రెడ్డి, డాక్టర్ రమేష్, డాక్టర్ చందూలాల్, పుస్తక రచయిత డాక్టర్ ఆరూరి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలను నెరవేరుస్తున్న సర్పంచ్ రాజేష్



**ప్రజాపక్షం/కమలాపూర్:** గ్రామపంచాయితీ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న మండలంలోని లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ కౌడగాని రాజేష్ ని గ్రామస్థులు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామ సర్పంచ్ గా తాను ఎన్నికైతే గ్రామంలో ఏ కుటుంబంలోనైనా ఆడపిల్ల జన్మిస్తే వారికి రూ. 5వేల 16, గ్రామంలోని దేవాలయంలో రేకుల షెడ్ నిర్మాణం లేక మాల వేసుకున్న హనుమాన్, అయ్యప్ప భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకుగాను రూ. 1 లక్ష పదివేల రూపాయల వ్యయంతో రేకుల షెడ్డు నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రారంభించానన్నారు. గ్రామంలో పోచమ్మ తల్లి దేవాలయాన్ని త్వరలో పూర్తి చేసి ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కక్కొటిగా నెరవేరుస్తున్నానని తెలిపారు. గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రజల సహాకారం ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కౌడగాని సాంబయ్య, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పెంచికల పేటలో బడిబాట

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** ఆత్మకూరు మండలంలోని పెంచికలపేట గ్రామంలో సోమవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల పెంచికలపేట ఆధ్వర్యంలో జయశంకర్ బడిబాట కార్యక్రమం చేపట్టారు. ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రజా ప్రతినిధులు సహకారంతో గ్రామంలోని ప్రధాన వీధులలో తిరుగుతూ బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయురాలు రోజా రాణి మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రజా ప్రతినిధుల పిల్లలను చదువుకున్న మేధావుల పిల్లలను ప్రభుత్వ బడికి పంపించాలని కోరారు. ప్రభుత్వ బడి ఉండగా ప్రైవేట్ బడి దండగా అని నినాదాలు చేస్తూ పిల్లలందరూ కరపత్రాలు పట్టుకొని పంచుతూ బ్యానర్ పట్టుకొని ప్రచారం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం తో పాటు ఉచిత పుస్తకాలు చక్కని ఆటపాటలతో గ్రంథాలయ సౌకర్యాలు ఉంటాయని అన్నారు .ఈ కార్యక్రమంలో పెంచికలపేట సర్పంచ్ మందపల్లి, గ్రామ పాలకమండలి, పంచాయతీ కార్యదర్శి పి. బుచ్చిరెడ్డి, ఉపాధ్యాయులు డి రాణి, కే హనుమాన్ ప్రసాద్ , అంగన్వాడీ టీచర్లు ,ఆశా వర్కర్లు ,గ్రామ ప్రజలు అందరు పాల్గొని బడిబాట కార్యక్రమం జయప్రదం చేశారు.

## ఘనంగా ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే

**ప్రజాపక్షం/ ఎల్కతుర్తి :** ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామంలో ప్రీ స్కూల్ సంసిద్ధత గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం అంగన్వాడి కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించరు.ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులు, వారు నేర్చుకున్న వివిధ నైపుణ్యాలను తల్లిదండ్రుల సమక్షంలో ప్రదర్శించారు.పిల్లలు తెలుగు, ఇంగ్లీష్ అక్షరాలు, గుణింతాలు, సంఖ్యలు, లెక్కింపు నైపుణ్యాలను చక్కగా ప్రదర్శించారు. అదేవిధంగా పాటలు పాడటం, కథలు చెప్పడం వంటి కార్యక్రమాలతో అందరినీ ఆకట్టుకున్నారు. ప్రాథమిక జీవన నైపుణ్యాలలో తమ ప్రతిభను చూపించిన చిన్నారులు, గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చేరడానికి సిద్ధంగా ఉన్నారని అంగన్వాటీచర్ సుకినే మాలతి తెలిపారు.అనంతరం పిల్లలకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఏఎన్ఎం ఆశా వర్కర్లు, సిఏలు, గర్భిణీ స్త్రీలు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లో గ్రాడ్యుయేషన్ డే సూపర్వైజర్ హేమలత

**ప్రజాపక్షం/నడికూడ :** నడికూడ సెక్టర్ స్థాయిలో మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రం1లో పోషణ పక్షంలో భాగంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు.తల్లిదండ్రుల ముందు ప్రీస్కూల్ పిల్లల ప్రతిభ ప్రదర్శించారు.అంగన్వాడీ కేంద్రాలకు ప్రైవేట్ స్కూలుకు దీటుగా పాఠ్య ప్రణాళికలు ఎల్కేజీ, యూకేజీ బుక్స్ అందజేశారు.అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాలలోపు పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపించి వారి సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడగలరని తల్లులకు సూపర్వైజర్ హేమలత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మార్గవి రెడ్డి, సర్పంచ్ మలహలరావు, కార్యదర్శి బిక్షపతి, ప్రీస్కూల్ పిల్లలు, తల్లులు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/కొడకండ్ల:** మండలంలోని మాజీ ఎంపీటీసీ, మార్కెట్ కమిటి మాజీ డైరక్టర్ కుందూరు విజయలక్ష్మి అమరేందర్ రెడ్డి మనుమ రాలు మైరా రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో బీఆర్ఎస్ నాయకులు గాంధీ నాయక్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సిందె రామోజీ, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ పేరం రాము, మేటి సోమ రాములు, ఎండీ ఆసిఫ్, రమేష్, శోభన్ గౌడ్, రణధీర్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదర్ మహేంద్ర ఆధ్వర్యంలో బసవేశ్వర జయంతి వేడుకలు

**ప్రజాఫక్షం/సంగారెడ్డి:** ఫోరమ్ పర్ బెటర్ అధ్య క్షులు శ్రీదర్ మహేంద్ర ఆద్వర్యంలో సంగారెడ్డి పట్టణం బై పాస్ రోడ్డు బసవేశ్వరా చౌక్ వద్ద ఉన్న మహాత్మా బసవేశ్వరా విగ్రహానికి పూల వేసి నివా ళులు అర్పించి బసవేశ్వర జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్బంగా పోరమ్ అద్యక్షులు శ్రీదర్ మహేంద్ర మాట్లాడుతూ బసవేశ్వరుడు సంఘ సంస్కర్త గా సామాజిక న్యాయం ,వివక్ష లేని సమాజం కోసం కాయకమే కైలాసం, అంటూ పనినే పూజించాలని గొప్ప సందేశాన్ని ఇచ్చి ప్రజ లను చైతన్యం చేసిన గొప్ప ఆద్మాత్మిక తత్వ వేత్త అని అన్నారు. ఆయన జీవిత చరిత్ర ను నేటి యువత తెలుసుకొని వివక్ష లేని సమాజం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పోరమ్ ప్రదాన కార్యదర్శి అమిదిపురం, మహేష్‌కుమార్, సహా కార్యదర్శి పాండురంగం ,కార్యవర్గ సభ్యులు రాజు మార్కుంది ,శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొ న్నారు.


## పారా లీగల్ వలంటీర్ల నియామకం కోసం దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాఫక్షం/సంగారెడ్డి:** జాతీయ న్యాయ సేవ అది కార సంస్థ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ హైద రాబాద్ వారి ఆదేశాల అనుగుణంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జిల్లా ప్రదాన న్యాయమూర్తి జి. భవాని చంద్ర సూచనలతో జిల్లా న్యాయ సేవాధి కార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య న్యాయ సేవాది కార సంస్థ తరపున ఉచితంగా న్యాయ సేవలు అందించుటకు గ్రామాలలో ప్రజలకు న్యాయ సల హాలు అవగాహన కల్పించుటకు ఉచిత న్యాయ సహాయం చేయుటకు ఔత్సహికుల నుండి పారా లీగల్ వాలంటీర్లు సేవలు , చేయుటకు దరఖా స్తులు ఆహ్వానించడం అయినది. అభ్యర్థులు నేటి నుండి 25 ఏప్రిల్ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులను జిల్లా న్యాయ సేవ అదికార సంస్థ కార్యాలయం సంగారెడ్డి, జిల్లా కోర్టు భవనములు, సంగారెడ్డి జిల్లా నందు ఇవ్వగలరు.

## బిసి బాలుర హాస్టల్ తనిఖీ చేసిన తహసీల్దార్ అశోక్

**ప్రజాఫక్షం/కొండాపూర్ :** కొండాపూర్ మండలం తొగర్ పల్లి ప్రభుత్వ బాలుర హాస్టల్ ను కొండా పూర్ తహసీల్దార్ అశోక్, సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్లోని వంటశాలలో పరిశీలిం చారు. అనంతరం విద్యార్థుల హాజరు శాతాన్ని రికార్డులను పరిశీలించి విద్యార్థుల చదువు వారికి అందించే ఆహారం పట్ల తగు జాగ్రత్తలు వహించా లని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని హాస్టల్ సిబ్బందికి సూచించారు.

## వర్ధన్నపేట రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అవినీతి అక్రమాలు




**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** వర్ధన్నపేట ఉప రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సామాన్య ప్రజ లను పట్టిపీడిస్తున్న అవినీతి అక్రమాలపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు అందింది. జాతీయ ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర నాయకులు ఈరెల్లి శ్రీనివాస్ మాదిగ సోమవారం వరం గల్ జిల్లా కలెక్టరేట్‌లో వినతి పత్రం సమ ర్పించారు.వర్ధన్నపేట కార్యాలయంలో పని జరగాలంటే సబ్ రిజిస్ట్రార్ ప్రభాకర్ రావుతో పాటు అక్కడి కింది స్థాయి సిబ్బంది ప్రజల నుంచి పెద్ద ఎత్తున ధనం వసూలు చేస్తు న్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా జూని యర్ అసిస్టెంట్లు సోమయ్య, అశోక్ అనే వ్యక్తులు కార్యాలయంలో దస్తావేజులు ముందుకు కదలాలంటే వేల రూపాయలు సమర్పించుకోవాలని వేధిస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. కొంతమంది దస్తావేజు లేఖరు లతో కుమ్మక్కై, అమాయక ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ లక్షల్లో లంచాలు డిమాండ్ చేస్తున్నారని వివరించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు వ్యవసాయ భూములను నివాస స్థలాలుగా మారుస్తూ, కనీస సౌక ర్యాలైన రహదారులు, నీటి వసతి కల్పిం చకపోయినప్పటికీ, అధికారులు లంచా లకు ఆశపడి అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని శ్రీనివాస్ మాదిగ ఆరోపిం చారు. ఒక్కో ప్లాటు రిజిస్ట్రేషన్ కోసం రూ. 40 వేల నుండి రూ. 80 వేల వరకు అదనంగా వసూలు చేస్తున్నారని, డబ్బులు ఇవ్వని పక్షంలో దస్తావేజులలో లోపాలు ఉన్నాయంటూ తిరస్క రిస్తున్నారని వారు వాపోయారు. వర్ధన్నపేట, పర్వత గిరి, రాయపర్తి మండలాల పరిధిలోని సుమారు 80 గ్రామాల ప్రజలు ఈ కార్యాలయంపై ఆధారపడి ఉన్నా రని, వీరిని ఇబ్బందులకు గురిచేస్తున్న అధికారులపై వెంటనే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## నూతన సాంకేతికతతో ఊపిరితిత్తుల వ్యాధులకు చెక్




**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** ప్రస్తుత సమాజంలో మారుతున్న జీవనశైలి, పెరుగుతున్న వాయు కాలుష్యం కార ణంగా ఊపిరితిత్తుల వ్యాధులు చాప కింద నీరులా విస్తరిస్తున్నాయని, వీటిని అరికట్టేందుకు నూతన సాంకే తిక పరిజ్ఞానం ఎంతో అవసరమని యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ వైద్య నిపుణులు డాక్టర్ నాగార్జున మాటూరు పేర్కొన్నారు. నగరంలోని కోడెం కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోద హైటెక్ సిటీ ఆసుపత్రి డాక్టర్ నాగార్జున మాటూరు ఈ మేరకు వివరాలను వెల్లడించారు.అధు నాతన చికిత్స గతంలో ఊపిరితిత్తుల సమస్యలకు కేవలం మెట్రో నగరాల్లోనే అందుబాటులో ఉన్న అత్యా ధునిక వైద్య సేవలు, సాంకేతికత వినియోగంతో ఎండో బ్రోన్కియల్ అల్ట్రాసౌండ్ (ఈబియూఎస్), ఇతర నూతన డయాగ్నోస్టిక్ పరికరాల ద్వారా ఊపిరితిత్తుల క్యాన్సర్, ఇతర జబ్బులను తొలి దశలోనే గుర్తించే అవ కాశం కలిగింది. కోవిడ్ తర్వాత చాలా మందిలో ఊపి రితిత్తుల సామర్థ్యం తగ్గిందని, దీర్ఘకాలిక దగ్గు లేదా ఆయాసం ఉన్నవారు వెంటనే నిపుణులను సంప్రదించా లని వైద్యులు సూచించారు. ధూమపానానికి దూరంగా ఉండటం, కాలుష్య నివారణ చర్యలు చేపట్టడం ద్వారా ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని వారు వివ రించారు.ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్‌కు చెందిన ప్రముఖ పల్మనాలజిస్టులు, వైద్య బృందంతో పాటు హాస్పిటల్స్ సిబ్బంది నరేష్, సాయి వెంకట్, విజయ్, అనుదీప్ ప్రతినిధులు పాల్గొన్నారు. అత్యుత్తమ వైద్య సేవలను ప్రజలకు చేరువ చేయడమే తమ లక్ష్య మని డాక్టర్ నాగార్జున మాటూరి స్పష్టం చేశారు.

## ధాన్యం కొనుగోలు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అట్టర్ ప్లాఫ్



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** ధాన్యం కొనుగోలు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అట్టర్ ప్లాఫ్ అయిం దని బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ పెంతల రాజ్‌కుమార్ అన్నారు. సోమవారం స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే డా. తాటికొండ రాజయ్య ఆదేశాల మేరకు కొనుగోలు సెంటర్లను సందర్శించిన రాజ్ కుమార్ మాట్లాడుతూ మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం, కొన్ని గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రం ఐకేపీ ఆధ్వ ర్యంలో ప్రారంభించి ఇప్పటికి 6 రోజులు అవుతున్నా కాంటలు ప్రారంభించడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి కాంటలు మొదలు పెట్టి ధాన్యాన్ని తరలించే విధంగా చూడాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వడ్డేగూడెం, తిమ్మాపూర్ గ్రామశాఖ నాయకులు రాజు, శ్రీను, రాజు, మహిపాల్, సంపత్, రాజు, కుమార్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మేడే కార్యక్రమాలను జయప్రదం చేయండి




**ప్రజాపక్షం/జనగామ:** పది రోజు లలో జరుగబోయే మేడే కార్యక్రమా లను ఊరుఊరునా, వాడవాడలా ఎర్రజెండాలు ఎగిరేసి, 8 గంటల పనిదినాన్ని సాధించిన మేడే అమర వీరులకు జోహార్లు అర్పించాలని పార్టీ శ్రేణులకు, కార్మిక వర్గానికి సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కన కారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పార్టీ జిల్లా కార్యాలయంలో సాంబరాజు యాదగిరి అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి నాయకుల సమావే శంలో కనకారెడ్డి పాల్గొని మాట్లాడుతూ మార్క్సిస్టు సిద్ధాంతకర్త కారల్‌మార్క్స్ కార్మిక వర్గానికి 8 గంటల పనిదినం కావాలని ఇచ్చిన పిలుపునందుకుని కార్మిక వర్గం చేసిన పోరాటాలు, త్యాగాల ఫలితంతో చికాగో నగరంలో అమరవీరుల త్యాగంతో ఎగిరిన ఎర్రజెండా పోరాటం ఫలితంగా ప్రపంచ వ్యాప్తంగా 8 గంటల పని దినాన్ని సాధించుకోవడం జరిగిందన్నారు. మే 1న జరిగే మేడే కార్యక్రమాలను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అహల్య, రమేష్, శేఖర్, జిల్లా కమిటి సభ్యులు గోపి, ప్రకాశ్, విజేందర్, ఉపేందర్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లు బిజెపి ఎన్నికల గారడి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం 2023లో ఆమోదించిన మహిళా రిజర్వేషన్ బిల్లు కేవలం ఎన్నికల గారడి మాత్రమేనని మండల మహిళా కాంగ్రెస్ అద్యక్షురాలు అమ్రాజు భాగ్యలక్ష్మి విమర్శించారు. సోమవారం ఆమె విలేకరులతో మట్లా డుతూ మహిళా సాధికారత పట్ల బీజేపికి చిత్తశుద్ధి లేదని మండిప డ్డారు. దేశాన్ని తప్పుదోవ పట్టించేలా ఉన్న ఈ బిల్లును డిలిమిటేషన్ జనాభా గణనతో ముడిపెట్టడం వెనుక బీజేపి కుట్ర దాగి ఉందని ఆమె ఆరోపించారు. డిలిమిటేషన్ సాకుతో మహిళలను మోసం చేయ డాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.

## సింగరాజుపల్లిలో బడిబాట




**ప్రజాపక్షం/దేవరుప్పుల:** సింగరాజుపల్లి గ్రామంలోని మూడు పాఠ శాలల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి గ్రామంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని సుచిత్ర, అంజయ్య గ్రామస్థులకు విజ్ఞప్తి చేశారు. విద్య తోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని, ప్రతి చిన్నారిని బడికి పంపాలని కోరారు. ఇంటింటికి తిరిగి వసతులపై అవగాహన కల్పించారు.

## కరెస్పాండెంట్ జేసురాజుపై తక్షణ చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** ఆదివారం రోజున కూడా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తూ బలవంతంగా పాఠశాలకు రప్పించి తరగ తులు నిర్వహిస్తున్నారనే తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు మండల విద్యాధికారి పాఠశాలకు వెళ్లి పరిస్థితిని పరిశీలించగా విధులలో భాగంగా వెళ్లిన ప్రభుత్వ అధికారిపై బాలయేసు పాఠశాల కరెస్పాం డెంట్ జేసురాజు దురుసుగా ప్రవర్తిస్తూ దుర్భాషలాడి, దాడికి యత్నిం చడం చట్ట విరుద్ధమైన చర్య అని బీజేపి జిల్లా నాయకుడు దుబ్బ రాజ శేఖర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంటనే జేసురాజుపై కేసు నమోదుచేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవా లన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడే వారిని ఎటి పరిస్థితుల లోను వదిలిపెట్టమని హెచ్చరించారు.

## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దని సర్పంచ్ కొడారి సాంబరాజు అన్నారు. మండలంలోని ఉప్పుగల్లు గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని తెలియజేశారు. దేశంలోనే రైతులకు పెద్దపీట వేస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం కుమారస్వామి, ఉప సర్పంచ్ మధు, సీసీ పరుశరాములు, కోమల, శ్రీవాణి, విజయ, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత ఉత్సవాలకు విరాళం అందించిన వెంకటేశ్వర్‌రెడ్డి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని బోనకొల్లూరులో ఈ నెల 24 నుంచి 30 వరకు నిర్వహించనున్న దుర్గామాత ఉత్సవాలకు గాను తనవంతుగా కేశిరెడ్డిపల్లికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నేత మల్లవరం వెంకటేశ్వర్‌రెడ్డి విరాళం అందించారు. ఆదివారం గ్రామాన్ని సందర్శించి సర్పంచ్ చిక్కుడు కల్పన కృష్ణతో కలిసి ఆయా కులాల పెద్దలు, కమిటీ సభ్యులకు విరాళం అందిస్తామని ప్రకటిం చారు. బొడ్రాయి ప్రతిష్టాపనకు రూ.1లక్ష, అదేవిధంగా వాటర్ ప్లాంట్ మరమ్మత్తులకు రూ.45వేలు, వడ్డెర సంఘం ఎల్లమ్మ ఆలయా నికి గాను రూ.20వేలు అందించామని తెలిపారు. అనంతరం దాత వెంకటేశ్వర్ రెడ్డిని శాలువాతో గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చిక్కుడు రవీం దర్, ఉప సర్పంచ్ వల్లపు శ్రీనివాస్, ఆలీంపూర్ మాజీ సర్పంచ్ బాల్ రెడ్డి, వార్డు సభ్యులు స్వామి, శ్రీనివాస్, నాయకులు నారాయణ, రమేష్, నరేష్, అయ్యాలం, నరేష్, పాల్గొన్నారు.

## రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్

**ప్రజాపక్షం/నర్సాపూర్:**నర్సాపూర్ మండల పరిధిలోని లింగాపూర్, ఆవంచ గ్రామాలలోని రైతు వేదికల్లో సోమవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు నేస్తం కార్యక్రమం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమాన్ని రైతులు, అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యక్షంగా నిక్షించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ సంధ్యారాణి, మండల వ్యవసాయ అధికారి దీపిక, ఆవంచ సర్పంచ్ స్రవంతి కరుణాకర్, లింగాపూర్ సర్పంచ్ రాజకళ శ్రీనివాస్ గుప్తా, వ్యవసాయం విస్తరణ అధికారులు దుర్గాప్రసాద్, రుతు, లక్ష్మి ఆయా గ్రామాల రైతుల పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సొంతింటి కల సాకారం

**ప్రజాపక్షం/శివ్వంపేట :** కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేద ప్రజల సొంతింటి కల సాకారమవుతుందని జిల్లా గ్రంథాలయ ఛైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి అన్నారు. మండలంలోని చెన్నాపూర్ గ్రామంలోని మరికంటి అశోక్, ప్రశాంతి దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని సోమవారం జిల్లా గ్రంథాలయ ఛైర్‌పర్సన్ సుహాసిని రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బండారిగంగాధర్‌లు హాజరై ప్రారంభించారు. అనంతరం లబ్దిదారులకు పట్టువస్త్రాలు అందజేసి ఆశీర్వదించారు. పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ మన్నె నర్సింలు, మాచునూరి శ్రీశైలంయాదవ్, సింగిరెడ్డి రాజిరెడ్డి, సింగిరెడ్డి అంజిరెడ్డి, గ్రామకమిటి అధ్యక్షులు బోయిని రవీందర్‌యాదవ్, సిరిపురం నాగభూషణం, సిరిపురం కృష్ణ, బోయిని నాగరాజు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## కో-ఆప్షన్ పదవికి కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్ దాఖలు

**ప్రజాపక్షం/మెదక్ :** మెదక్ మున్సిపల్ కార్యాలయంలో కోఆప్షన్ సభ్యుల నియామకానికి సంబంధించిన నామినేషన్ పత్రాలను సోమవారం మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు, పట్టణ పార్టీ అధ్యక్షులు గంగాధర్, కౌన్సిలర్ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరీచర్ల అనూష దరఖాస్తును మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు. మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్, నాయకులు మ్యాడం బాలకృష్ణ, కౌన్సిలర్లు గంట సంపత్, ఏండి మన్సూర్, శివరామకృష్ణ, హరిత నర్సింగ రావు, ముత్యం గౌడ్, మాజీ కౌన్సిలర్ గేలెన్, జాయిమ్రే, క్రాంతి దీప్ తదితరులు ఉన్నారు.

## జనగణన శిక్షణ కేంద్రాలను సందర్శించిన డిపిఓ

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:**మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని జూనియర్ కళాశాలలో సోమవారం ఎన్యూమరేటర్, సూపర్వైజర్లకు జనగణన శిక్షణ తరగతులను డిపిఓ యాదయ్య సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, శిక్షణలో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అవగాహన కల్పించుకోవాలని సూపర్వైజర్లకు సూచించారు. ప్రశ్నలు సమాధానా రూపంలో జనగణకు సంబంధించి వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ సురేష్ బాబు, తహాసిల్దార్ మల్లయ్య, తదితరులున్నారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లుపై కేంద్రం లోని బిజెపి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

**ప్రజాపక్షం/నర్సాపూర్:**మహిళా రిజర్వేషన్ల బిల్లు పై కేంద్రం లోని బిజెపి ప్రభుత్వానికి ప్రధానినరేంద్ర మోడీకి చిత్తశుద్ధి లేదని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మెదక్ జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్పర్సన్ సుహాసిని రెడ్డిలు అన్నారు. సోమవారం నర్సాపూర్ నియోజకవర్గ కేంద్ర నర్సాపూర్ పట్టణంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్నని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి లు మాట్లాడుతూ కేంద్రంలో ని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోవడానికి బిజెపి ప్రభుత్వం ప్రధాని మోడీయే కారణమని అన్నారు. ప్రధానమంత్రి మోడీ ప్రభుత్వం కుట్రతో మహిళా బిల్లు చట్టం ముసుగులో 131 సవరణతో డీలిమిటేషన్, కేంద్ర పాలిత ప్రాంతాల సవరణ చట్టం తీసుకువచ్చిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ లక్ష్యం మహిళలకు రిజర్వేషన్ తీసుకురావడం కాదని అన్నారు. ఈ మేరకు ప్రధాని మోడీ, బిజెపి నాయకులు మహిళలకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. నిజంగా ప్రధాని మోడీకి బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే కేవలం మహిళలకు రిజర్వేషన్ కల్పించే చట్టాన్ని తీసుకువస్తే కాంగ్రెస్ పార్టీ మద్దతునిచ్చేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి గంగాధర్, శివ్వంపేట్ మండల అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, సర్పంచ్ రవీందర్ యాదవ్, దాడిగా నరేష్, మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొనారు.



## మొండి బకాయిలు చెల్లించక పోతే ఆస్తులు జప్తు

**ప్రజాపక్షం/వెల్దుర్తి:**వెల్దుర్తి మండల మహిళ సమైక్య సంఘాల్లో మొండి బకాయిలు చెల్లించక పోతే నోటీసులు ఇచ్చి ఆస్తులు జప్తు చేస్తామని వెల్దుర్తి మండల ఏపిఎం సుభాష్ గౌడ్ తెలిపారు. 2025 2026 మండల మహిళా సమైక్య సంగం ఆర్థిక సంవత్సరం సమావేశంలో ఆయన మాట్లాడుతూ 369 సంఘాలకు 3081.4 కోట్లు లోన్లు ఇవ్వడం జరిగింది అని బ్యాంక్ లింకేజ్ ఎన్ పిఏ 45 సంఘాల అమౌంట్ 113.64 స్త్రీనిధి ఎన్‌పిఏ ఉన్న సంఘాలు 101, అమౌంట్ 8844311, మండల మహిళా సమైక్య కు ప్రభుత్వ తరుపున ఆర్టీసీకి బస్సు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఎన్‌పిఏ ఉన్న సంఘాలు ఈ నేల లాస్ట్ వరకు కట్టక పోతే ఆ సంఘం సభ్యులకు ఆర్ఆర్ యాక్టివ్ కిందా నోటీస్ ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు ఉద్యమ రిజిస్టర్ గురించి ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందని అలాగే అన్ని ఎస్ఈఆర్‌పి చేసే అన్నీ అంశాలపైన మరియు మహిళ శక్తి సంబంధించిన అన్ని అంశాల పైన చర్చించడం జరిగింది వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంజి లాలూ నాయక్, సీసీ సుల్తానా, విజయలక్ష్మి , లక్ష్మ ణ్ , స్వప్న, ఎమ్మెస్ అధ్యక్షులు రూప కార్యదర్శి భాగ్యరాణి, నర్సమ్మ ఎంఎస్‌ఏ గీత, ఎంసిఓ గంగాధర్, సిఆర్‌పి శివ, అన్ని గ్రామ సంఘాల అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.



## కోఆప్షన్ సభ్యుల ఎన్నికల్లో బిఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించాలి

ప్రజాపక్షం/మెదక్ : మెదక్ మున్సిపల్ కార్యాలయంలో కో ఆప్షన్ సభ్యుల పదవులకు సంబంధించి బిఆర్‌ఎస్ పార్టీ తరపున నలుగురు అభ్యర్థులు సోమవారం నామినేషన్ పత్రాలను సమర్పించారు. వంజరి జయరాజ్, మెంగాని విజయలక్ష్మి, నౌషిన్, ఫాజిల్, తదితరులు మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, సురేందర్ గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు, కౌన్సిలర్ల సమక్షంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి తమ దరఖాస్తులను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్లు మల్లికార్జున గౌడ్, సురేందర్ గౌడ్ మాట్లాడుతూ త్వరలో జరగబోయే మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల ఎన్నికల్లో బిఆర్‌ఎస్ మద్దతు ఉన్న అభ్యర్థులను గెలిపించాలని కౌన్సిలర్లను కోరారు. ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మెదక్ పట్టణంలో ప్రజాస్వామ్య విలువలు దెబ్బతినేలా అధికార పార్టీ వ్యవహరిస్తోందని ఆరోపించిన వారు, బిఆర్‌ఎస్ అభ్యర్థులకు గెలిపిస్తే ప్రజా సమస్యలను బలంగా ప్రస్తావిస్తారని తెలిపారు. కౌన్సిలర్లకు నిర్మాణాత్మక సూచనలు అందిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. 32 మంది కౌన్సిలర్లు తమ అమూల్యమైన ఓటు ను బిఆర్‌ఎస్ అభ్యర్థులకు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణా రెడ్డి, కృష్ణ గౌడ్, కౌన్సిలర్లు, ఉదయ్ కుమార్, జుబేర్ అహ్మద్, సోహల్, దీపక్ కుమార్, మాజీ కౌన్సిలర్లు విశ్వం, మల్లేశం, విజయ లక్ష్మి తో పాటు తదితరులు ఉన్నారు.



## ఝూన్సీలింగాపూర్‌లో దోపిడీకి వ్యతిరేక హక్కుపై న్యాయ అవగాహన

**ప్రజాపక్షం/రామాయంపేట:** మెదక్ జిల్లా ఝూన్సీలింగాపూర్‌లో దోపిడికి వ్యతిరేక హక్కుపై ఐసిఎఫ్ఏఐ లాస్కూల్, ఐఏహెచ్ఈ హైద్రాబాద్ లీగల్ సొసైటీ అధ్వర్యంలో సోమవారం న్యాయ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచు మానెగల్ల రామకిష్టయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి మెదక్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటి చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కరుణాకర్ ముఖ్య అతిథిగా హాజరై గ్రామీణ ప్రజలకు రాజ్యాంగం కల్పించిన రక్షణల గురించి వివరించారు. బారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 23 ప్రకారం మానవ అక్రమ రవాణాను నిర్మూలించడం, పౌరులను ఏ ప్రయోజనం కోసమైన కొనడం లేదా అమ్మడం చట్ట రీత్యా నేరమన్నారు. అసంఘటిత రంగంలోని వ్యవసాయ కార్మికులు, రోజువారి వేతన కార్మికులు తమకు ఉండాల్సిన హక్కులు, సామాజిక భద్రతా ప్రయోజనాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. బలవంతపు శ్రమ, మానవ అక్రమ రవాణా, బాలకార్మిక వ్యవస్థ వంటి సామాజిక రుగ్మతల నుండి గ్రామీణ జనాబాను రక్షించడమే ఈకార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. మెదక్‌లో డిఎల్ఎస్ఏ కార్యాలయంలో అందుబాటులో ఉన్న ఉచిత న్యాయ సేవల గురించి న్యాయ పరమైన సహాయం కోసం నాల్సా హెల్ప్‌లైన్ నంబర్ 15100ను సంప్రదించాలని సూచించారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## బాలికల వసతి గృహాన్ని సందర్శించిన

**ప్రజాపక్షం/నర్సాపూర్:**నర్సాపూర్ పట్టణంలోని బాలికల వసతి గృహాన్ని సోమవారం నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ లక్ష్మి రాజు యాదవ్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వసతిగృహంలోని సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని వసతిగృహ అధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట కౌన్సిలర్ సుధీర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## పేదలు ఆత్మగౌరవంతో జీవించాలనే ఇందిరమ్మ ఇండ్లు

**ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట్ :** మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో గొల్ల మమత హన్మంతు కోల్చెల్మ కవిత హన్మంతు, ఉప్పరి వెన్నెల శ్రీనివాస్, ముక్తా లక్ష్మాపూర్ గ్రామంలో ఆకుల సోనీ రమేష్, పిట్ల పుష్పాల రమేష్, వేల్పుగోండ సుశీల సంగయ్య ల నూతన ఇందిరమ్మ ఇళ్లను సోమవారం నారాయణఖేడ్ నియోజకవర్గ శాసనసభ్యులు సంజీవరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి పేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందని అన్నారు. ఇండ్లు లేని ప్రతి నిరుపేదకు దశలవారీగా పక్క ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. నేడు సొంత ఇంటిలోకి అడుగుపెడుతున్న మహిళా లబ్దిదారులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, స్థానిక మండల సర్పంచ్లు, గ్రామస్తులు, లబ్దిదారుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రేగోడ్ లో వైభవంగా బసవేశ్వర్ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/రేగోడు:** మండల లోని సోమవారం బసవేశ్వర్ జయంతి వేడుకలు సందర్బంగా బసవేశ్వర్ విగ్రహానికి పూజలు నిర్వహించి జెండా ఆవిష్కరణ చేశారు రేగోడ్ కొండాపూర్ జగిర్యాల అర్ ఇటిక్యాల టి.లింగంపల్లి ప్యారారం మక్త వెంకటాపూర్ గ్రామాల్లో ఘనంగా నిర్వహిచారు ప్రతి ఒక్కరు బసవేశ్వర్ అడుగుజాడల్లో నడవాలని అన్నారు కార్యక్రమంలో గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## వడగండ్ల వానతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

**ప్రజాపక్షం/రామాయంపేట :**వడగండ్ల వానతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగిరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆకస్మాత్తుగా కురిసిన అకాల వర్షం, వడగండ్ల వాన రైతులను నిలువునా ముంచిందని, కోతకు వచ్చిన వరి పంటలు పూర్తిగా నేలపాలైందని తెలుసుకున్న ఆయన పార్టీ నాయకులతో కలిసి సోమవారం మండలంలోని పంట పొలాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతికొచ్చిన పంట నేలపాలవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారని, మామిడి రైతులు కూడా పెద్ద ఎత్తున నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత నష్టం జరిగినా రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు కనీసం క్షేత్రస్థాయిలో పర్యటించి నష్ట పరిహారం అంచనా వేయడంలో విఫలమైందని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ స్పందించి సర్వే నిర్వహించి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ద్వారా పరిహారం అందే విదంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల శేఖర్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## కొంతాన్‌పల్లిలో చలివేంద్రం ఏర్పాటు...

**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండలంలోని కొంతాన్‌పల్లి గ్రామంలో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు చలివేంద్రాన్ని సర్పంచ్ చింతల విజయవెంకటరాంరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వేసవి ఎండల దృష్ట్యా ప్రజలకు చలివేంద్రంతో నీటి అందించేందుకు ప్రారంభించడం జరిగిందన్నారు. ఎండల నుంచి రక్షణ పొందేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాధిక, ఉపసర్పంచ్ బొల్లారం కుమార్, వార్డు సభ్యులు ఉప్పరి సంతోష్, సార శంకర్‌లాల్, గుండు వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నగర ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరణ

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**సోమవారం జి డబ్ల్యూఎంసి ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో గ్రీవెన్స్(ప్రజావాణి) కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ చంద్రశేఖర్, ఆయా విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు నగర ప్రజల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అందజేసిన దరఖాస్తులను స్వీకరించి పరిష్కర నిమిత్తం ఆయా విభాగాలకు చెందిన అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా టౌన్ ప్లానింగ్ 46, ఇంజనీరింగ్ 33, రెవెన్యూ 18, హెల్త్, శానిటేషన్ 05, హార్టికల్చర్ 02, మొత్తం 104. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ శంకర్ లింగం, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, వెటర్నరీ వైద్యులు డాక్టర్ గోపాల్‌రావు, డిప్యూటీ కమిషనర్‌లు ప్రసన్నరాణి సమ్మయ్య, పన్నుల అధికారి రామకృష్ణ, ఎంహెచ్‌ఓ డాక్టర్ రాజేష్, హెచ్‌ఓ లక్ష్మారెడ్డి, పాల్గొన్నారు.

## మహిళ సంఘం నూతన భవన పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/నల్లబెల్లి:**రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్ద పీఠ వేస్తు వడ్డీలేని రుణాలు అందించి ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తుందని వరంగల్ జిల్లా నల్లబెల్లి కాంగ్రేస్ మండల పార్టీ అధ్యక్షుడు మాలోతు చరణ్‌సింగ్ అన్నారు . సోమవారం మండలంలోని కన్నారావుపేట గ్రామంలో జిల్లా కార్యదర్శి చిట్యాల తిరుపతిరెడ్డితో కలిసి నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి మహిళ సంఘం నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో పనులు ప్రారంభించారు . ఈ సందర్బంగా కాంగ్రేస్ మండల పార్టీ అధ్యక్షుడు మాలోతు చరణ్‌సింగ్ మాట్లాడుతూ మహిళలు సమావేశాలు పెట్టుకోవాడానికి ఏలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు నూతన భవన నిర్మాణంనకు నిధులు మంజూరి ఇచ్చినారని చెప్పారు . ఈ కార్యక్రమంలో కన్నారావుపేట గ్రామ సర్పంచు పల్నాటి మూర్తి ,నల్లబెల్లి మండల కాంగ్రేస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్ ,కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు ఏడాకుల సంపత్‌రెడ్డి ,పార్టీ నాయకులు జిల్లా మునీంధర్ ,వేముల సంపత్‌రెడ్డి ,బత్తిని మహేష్ ,మాసనపెల్లి అఖిల్ ,గద్దల సురేష్ , పసుల సహదేవ్ ,దేవేందర్ పాల్గోన్నారు

## నర్సంపేట కురుమ సంఘానికి రాష్ట్ర నాయకుల ప్రశంసలు

**ప్రజాపక్షం/ నర్సంపేట:** నర్సంపేట డివిజన్ కురుమ కుల సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ యగ్గె మల్లేశం, రాష్ట్ర అధ్యక్షులు క్యామ మల్లేశంలను హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ యగ్గె మల్లేశం, రాష్ట్ర అధ్యక్షులు క్యామ మల్లేశంలతో సమావేశమై సంఘం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. 500కు పైగా సభ్యత్వాలతో, సుమారు రూ.20 లక్షల నిధులతో సంఘాన్ని సమర్థంగా నిర్వహిస్తూ చేపడుతున్న కార్యక్రమాలు ఆదర్శంగా ఉన్నాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు బుడగొండ బిక్షపతి, గౌరవ అధ్యక్షులు కోరే సుధాకర్, ఉపాధ్యక్షులు కోరే రాము, కో రే రాజేష్, అల్లి రవి, కడారి శివ, ఓయూ జేఏసీ నాయకులు కోరే కు మార్ పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడైన కురుమ కులానికి చెందిన దొడ్డి కొమురయ్య రూపు రేఖలు నేటి తరానికి తెలియాలని, వెంటనే దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ మరుపల్ల రవి డిమాండ్ చేశారు. సోమవారం కరీమాబాద్ బీరన్న స్వామి దేవాలయంలో జరిగిన సమావేశానికి వరంగల్ జిల్లా కురుమ సంఘం కన్వీనర్, 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్లి రవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య జయంతి, వర్ధంతి ఉత్సవాలు అధికారికంగా నాలుగు గోడల మధ్య జరుపుకుంటున్నారే గాని బహిరంగంగా జరుపకపోవడం చాలా బాధాకరమని ఆయన అన్నారు. వరంగల్ నగరంలోని ముఖ్య కూడలిలో అనగా ఉర్సు గుట్టు జంక్షన్ వద్ద, నాయుడు పెట్రోల్ పంప్ జంక్షన్ వద్ద ప్రభుత్వపరంగా విగ్రహం ప్రతిష్టించి అధికారికంగా జయంతి, వర్ధంతి వేడుకలు ప్రభుత్వపరంగా నిర్వహించాలని అన్నారు. అలాగే ఈ నెల 24వ తేదీ శుక్రవారం శ్రీ భద్రకాళి దేవస్థానంలో శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ మహోత్సవంలో భాగంగా మన కురుమ కులస్తులకు సాయంత్రం శేష వాహన సేవలో పాల్గొనుటకు అవకాశం కల్పించినందున కురుమ కులస్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. ఈ సమావేశంలో కురుమ సంఘం నాయకులు ఏరా కోటేశ్వర్, కోరే కృష్ణ, మండల హరీష్, గౌడ శ్రీనివాస్, ముదికిరాజు, జినుక రమేష్ నరిగే లక్ష్మ ణ్, మరుపల్ల ఈశ్వర్ ప్రసాద్, చీర అశోక్, మండల సీతారాములు, కోరె నాగరాజు, నరిగే శ్రీను, కోరే గురుమూర్తి, చీర భరత్, కంచ మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జగద్గురు భగవత్ శ్రీరామానుజాచార్యుల శోభాయాత్ర



**ప్రజాపక్షం/ఖిలావరంగల్:** చరిత్రకు నిలయమైన మన వరంగల్ నగర నడి మధ్యన ఉన్న గోవింద్రాద్రి కొండపై స్వయంభుగా వెలిసిన శ్రీదేవి భూదేవి నీలాదేవి సతీసమేతుండైన శ్రీ గోవిందరాజ స్వామి దివ్య సన్నిధానం నందు జగద్గురు భగవత్ శ్రీ రామానుజాచార్యుల తీరు నక్షత్రాన్ని పురస్కరించుకొని 22 బుధవారం సాయంత్రం 6గంటల నుండి వరంగల్ నగర పురవీధుల గుండా రామానుజాచార్యుల శోభాయాత్ర(రథయాత్ర) ఎంతో వైభవోపేతంగా నిర్వహించుటకు ఏర్పాట్లు జరిగాయి. జగద్గురు భగవత్ శ్రీ రామానుజాచార్యుల శోభాయాత్ర గోడపత్రక ఆవిష్కరణ శ్రీ గోవిందరాజస్వామి దేవాలయ ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి, ముఖ్య అతిథులు తెలంగాణ రాష్ట్ర అర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గంగు ఉపేంద్ర శర్మ, తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్, దేవాలయ కార్య నిర్వహణ అధికారి అద్దంకి నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు తనువుల రత్నాకర్, రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శి మీసాల ప్రకాష్, ఆలయ అర్చకులు వరయోగుల ప్రసాద్, వెంకటేశ్వర్లు, తాడూరి రమేష్, రవికుమార్, స్థానిక భక్తులు,పాల్గొన్నారు.

## పిల్లల భద్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### టౌన్ సీఐ ముస్కు శ్రీనివాస్ విజ్ఞప్తి



**ప్రజాపక్షం / నర్సంపేట :** నర్సంపేట పట్టణం, మండలంలోని ప్రజలు ఎండాకాలంలో స్కూల్, కాలేజీ సెలవులు ఉన్న నేపథ్యంలో పిల్లల భద్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నర్సంపేట టౌన్ సీఐ ముస్కు శ్రీనివాస్ సూచించారు. పిల్లలను చెరువులు, కాలువలు లేదా ఇతర ప్రమాదకర ప్రదేశాల్లో ఈతకు పంపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అలాగే, పిల్లలు బయట ఎక్కువ సేపు తిరిగితే వడదెబ్బ తగిలే ప్రమాదం ఉన్నందున అవసరం లేకుండా బయటకు వెళ్లకుండా చూడాలని తెలిపారు. ఎండా కాలంలో దొంగతనాలు జరిగే అవకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. విహార, తీర్థయాత్రలకు, ఇతర ప్రాంతాలకు వెళ్ళేటప్పుడు చుక్కుపక్కల వారితో పాటు పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే ఇండ్ల వద్ద రాత్రి వేళ్లలో లైట్లు వేసి ఉంచాలని అన్నారు. వేసవికాలం దృష్టిలో పెట్టుకొని పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా ఉండాలన్నారు. తమ ఇళ్ల భద్రతపై శ్రద్ధ వహించి పోలీస్ స్టేషన్ నంబర్ 8712685021 కు సంచారం ఇవ్వాలని నర్సంపేట టౌన్ సీఐ ముస్కు శ్రీనివాస్ తెలిపారు.

## ప్రాణాలు పోయిన రైతు కూలీల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియో చెల్లించాలి



**ప్రజాపక్షం/ వరంగల్ :** రాష్ట్రంలో భానుడి భగభగలతో ఎండ తీవ్రతతో వడ దెబ్బకు గురై ప్రాణాలు కోల్పోయిన రైతు కూలీల ఇతర శ్రమజీవుల కుటుంబాలకు రూ. 25 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియో చెల్లించి ఆదుకోవాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు 42 నుండి 45 డిగ్రీలకు పైననే నమోదు అవుతున్నాయని, ఈ పరిస్థితులలో ఉపాధి పనులకు వెళ్తున్న కార్మికులు, వ్యవసాయ పనులకు వెళ్తున్న రైతు కూలీలు, వివిధ రకాల పనులకు వెళుతున్న శ్రమజీవులు వడదెబ్బలకు గురై ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు వివిధ జిల్లాలలో జరుగుతున్నాయన్నారు. కుటుంబ పోషణ కోసం కూలి నాలి పనులు, వ్యవసాయ పనులు చేసుకుంటేనే తప్ప బ్రతకలేని రైతు కూలీలు శ్రమజీవులు విధి లేని పరిస్థితుల్లో పనులకు వెళ్లి వడదెబ్బలకు గురై ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేట మండలంలో భోజ్యానాయక్ తండ కు చెందిన భూక్య జంకు, ఖమ్మం జిల్లా చింతకాని మండలం నాగినికొండ గ్రామానికి చెందిన షేక్ మీరా, కొత్తగూడెం జిల్లాలో వల్లెపు వెంకటమ్మ, కామారెడ్డి జిల్లాలో చాకలి మల్లయ్య, మంచిర్యాల జిల్లాలో చల్లూరి రుక్మ, పెద్దపల్లి జిల్లాలో దాసరి రమేష్, రాజన్న సిరిసిల్ల జిల్లాలో నల్లాల మోహన్, కామారెడ్డి జిల్లాలో లింగాల రాములు ఇంకా అనేక మంది వివిధ జిల్లాలలో ఇటీవల వడదెబ్బకు గురై తమ ప్రాణాలు కోల్పోవడంతో ఆ కుటుంబాలు శోకసంద్రంలో మునిగాయన్నారు. ప్రతిరోజు వడదెబ్బలకు గురై ఎంతోమంది ఎస్సీ, ఎస్టీ,బిసి, మైనారిటీ, బడుగు, బలహీన వర్గాలకు చెందిన కష్టజీవులు తమ ప్రాణాలు కోల్పోయి వారి కుటుంబాలు ఏదిక్కులేని అనాథలుగా జీవించే పరిస్థితి దాపురిస్తున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి వడదెబ్బలకు గురై మరణించిన వారి కుటుంబాలకు రూ. 25 లక్ష ఎక్స్ గ్రేషియో చెల్లించడంతోపాటు అన్ని విధాలుగా ఆ కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.


## వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**ప్రజాపక్షం / నల్లబెలి:**వేసవి కాలం ప్రారంభమైన తరుణంలో ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వరంగల్ జిల్లా నల్లబెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి పి.బి అచార్య కోరారు . సోమవారం పిహెచ్‌సిలో విలేకరులతో మాట్లాడుతూ రోజు రోజుకు ఎండ తీవ్రత పెరుగుతుందని ముఖ్యంగా వృద్ధులు ,పిల్లలు భానుడి ప్రతాపం పడకుండా చూసుకుంటు సాధ్యమైనంత వరకు ఎండలో తీరగకుండా చూసుకోవాలన్నారు . బయటికి వెళ్ళాలని అనుకునే వారు ఉధయం 10 గంటల లేపే పనులు ముగించుకోవాలని ఇల్లు చేరుకోవాలన్నారు .సాయంత్రం 4 గంటల వరకు ఉష్ణోగ్రత తగ్గిన అనంతరం మళ్ళీ బయటకు వెళ్లాలని ఎండ వేడిమి బారిన పడకుండా ఉండేంధుకు వైద్య సిబ్బంది సూచించిన విధంగా జాగ్రత్తలు పాటించాలన్నారు .

## ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం

**ప్రజాపక్షం/రాయపరి:**వేసవి ఎండ తీవ్రతల దృష్ట్యా ప్రయాణికులు, బాటసారుల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్ర ఏర్పాటు చేయడం జరిగిందని మండల అభివృద్ధి అధికారి గుగులోత్ కిషన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బస్టాండ్‌లో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రయాణకులకు, ప్రజలకు చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఎండలు బాగా కొడుతున్నందున ప్రజలు అత్యవసరం అయితే తప్పా బయటకు రావద్దని అన్నారు. ఎండాకాలం పూర్తి అయ్యే వరకు చలివేంద్రంను కొనసాగించాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వినోద్ కుమార్, ఉప సర్పంచ్ మచ్చ రమేష్, మాజీ ఏఎంసి మార్కెట్ వైస్ ఎండి నయిమ్, వార్డు సభ్యులు గారే కళ్యాణి విష్ణు, పిరని రాజబాబు, కుంట రాంబాబు, దూరిశెట్టి స్వప్న, కాంతుల రవళి జంపి, కుంట రాజు, జమిళ, కారోబార్ మల్లయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది రాజు, సంబరాజు, సబితా, పాల్గొన్నారు.

## పర్వతరాజకుమారి(మహేశ్వరి)గా భద్రకాళి అమ్మవారు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో ఈ నెల 19 నుండి 30 గురువారం వరకు పది రోజుల పాటు అత్యంత వైభవోపేతంగా నిర్వహించబడే శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలకు ఆదివారం అంకురార్పణ జరుగగా సోమవారం మొదటి రోజు కార్యక్రమాల్లో భాగంగా జరిగింది. ధ్వజారోహణానికి ముందుగా చరుస్థానార్చన నిర్వహించిన అనంతరం భేరీ పూజ జరిపి భేరీ తాండనం దేవతాహ్వానం ఆలయ అర్చకులు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారిని పర్వతరాజకుమరి(మహేశ్వరి)గా అలకరించి వృషభ వాహనం మీద, సాయంకాలం అమ్మవారిని మృగవాహినిగా అలంకరించి ఊరేగింపు జరిపారు. నాలుగు పాదాలు కలిగిన వృషభాన్ని ధర్మస్వరూపంగా శాస్త్రాలు అభివర్ణించాయి. అట్టి వృషణ వాహనంపై పర్వతరాజకుమారిగా సేవించబడుతున్న అమ్మవారిని దర్శించడం వలన ధర్మ శ్రద్ద కలుగుతుంది. వృషణ వాహనంపై, మృగవాహనంపై సేవించబడుతున్న అమ్మవారి దర్శనం వలన సాధకుడికి చంచలత్వం పోయి స్థిరమైన బుద్ది కలిగి సాధన సక్రమంగా కొనసాగుతుంది. కన్యలకు వివాహమై మంచి భర్త దొరుకుతాడని ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప్పరి శేఖర్ సాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి సత్యం సాగర్, వడ్లకొండ కుమారస్వామి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి, అయోధ్య సగర, తాడిశెట్టి విద్యాసాగర్, వంద మంది సగర కులస్తు లు పాల్గొన్నారు.

## బాడిబాటతో విద్యా వెలుగు

**ప్రజాపక్షం/గూడూరు:**బేతంచర్ల గ్రామంలోని జిపిఎస్ పాఠశాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 20 నుంచి 26 వరకు బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.రాబోయే విద్యా సంవత్సరాన్ని దృష్టిలో ఉంచుకుని ముందుస్తు చర్యగా ఈ కార్యక్రమాన్ని గ్రామంలో అవగాహన ర్యాలి నిర్వహించి బడిఈడు పిల్లలను తప్పనిసరిగా పాఠశాలలో చేర్పించాలని పిలుపునిచ్చారు.బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలనకు కృషి చేస్తూ పనిచేస్తున్న చిన్నారులను కూడా విద్యాభ్యాసం వైపు దారితీసేలా ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముయ్యబోయినవెంకన్నఉపాధ్యాయులు రేగ సాంబయ్య సుంచ లక్ష్మయ్య పాటు విద్యార్థులు గ్రామస్థులు గ్రామ మహిళలు పాల్గొన్నారు

## నిధుల దుర్వినియోగంపై వాట్సప్‌లో వైరల్

**ప్రజాపక్షం/నర్సింహులపేట:**గ్రామ పంచాయితీ నిధులు దుర్వినియోగం జరిగాయని వాట్సప్ వేదికగా ఓ పోస్టు వైరల్‌గా మారింది.పూర్తి వివరాల్లోకి వెళితే మండలంలోని పెద్దనాగారం గ్రామ పంచాయితీ సర్పంచ్,ఉపసర్పంచ్,కార్యదర్శి ముగ్గురు కలసి గ్రామంలో సుమారు ఆరు లక్షల రూపాయల నిధులు దుర్వినియోగం చేశారని ఆదివారం గ్రామ రచ్చమండ వద్ద చర్చ కూడా జరిగిందని సోమవారం గ్రామానికి చెందిన యువకుడు వాట్సప్‌లో పోస్టు చేశాడు.గ్రామంలో అధికారంలోకి వచ్చినప్పటి నుండి వార్డు సభ్యుల అంగీకారం లేకుండా సంబంధిత ఏఈ ఎంబి రికార్డు చేయకుండా నిధులు దుర్వినియోగానికి పాల్పడ్డారని వాట్సప్ పోస్టు వైరల్‌గా మారింది.దీనిపై ఎంపీడీవో కలెక్టర్‌కు సైతం ఫిర్యాదు చేసినట్లు,ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోతామని వివరంగా రాసి గ్రూపుల్లో వైరల్ చేశారు.ఈ పోస్టు కాస్త వైరల్‌గా మారడంతో మండలంలోని పలు గ్రామాల్లో కూడా ఇదేవిధంగా నిధులు దుర్వినియోగం జరిగాయేమోనని అయా గ్రామాల ప్రజలు చర్చించుకుంటున్నారు.దీనిపై సంబంధిత అధికారులు స్పంధించి తేల్చాల ని మండల ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుతం ఈ పోస్టు మండలంలో హట్ టాపిక్‌గా మారింది.

## జనహృదయనేత దళిత ఆపద్బాంధవుడు తెలంగాణ రాష్ట్ర బక్కి వెంకటయ్య

**ప్రజాపక్షం/కౌడిపల్లి:**తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య 59 వ జన్మదిన వేడుకలు కౌడిపల్లి మండల పరిధిలోని వెంకట్రావుపెట్ లో మెదక్ జిల్లా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కల్లూరు సంజీవ అంబేద్కర్ సంఘం జిల్లా నాయకుల ఊరట్ల శివ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించిన జన్మదిన వేడుకల్లో కల్లూరి సంజీవ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న అన్యాయాలను ఎక్కడికి అక్కడ ఎండగడుతూ దళితుల పట్ల ఎనలేని సేవలు చేస్తున్న వెంకటయ్య ఇలాంటి వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మన్నె బిక్షపతి, బేగరి రాములు, శీను, రవి, నిరుడి యాదమ్మ, బేగరి లక్ష్మి, సుంచ తులసమ్మ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన



**ప్రజాపక్షం/హసన్ పర్తి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లో సంక్షేమ ఫలితాలను ప్రజల గడపకు చేరుస్తూ మరో మైలురాయిని చేరుకుంది. ఈ కార్యక్రమంలో భాగంగా హసన్ పర్తి మండల పరిధిలోని సీతంపేట గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారు గోపరాజు సుగుణమ్మ ప్రభుత్వం మంజూరు చేసిన రూ.5 లక్షల ఆర్థిక సహాయంతో ఇంటి నిర్మాణాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా నూతన గృహ ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ ఎంపీ కడియం కావ్య, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు హాజరై రిబ్బన్ కట్ చేసి ఇంటిని ప్రారంభించారు. గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు, అధికారులు, కార్యకర్తల సమక్షంలో ఈ కార్యక్రమం ఆనందోత్సాహ వాతావరణంలో జరిగింది.అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారు లబ్ధిదారు కుటుంబానికి బట్టలు అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఇంటిలో కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా, అభివృద్ధితో జీవించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పథకాల ద్వారా ఒక పేద కుటుంబానికి సొంత ఇంటి కల నెరవేరడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రామ్ నరసింహారెడ్డి, ఆత్మకూరు ఏఎంసీ వైస్ చైర్మన్ తగేళ్ళపల్లి తిరుపతి, మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందరెడ్డి, నాయకులు ఎర్రుకొండ శ్రీనివాస్, గొర్రె కిరణ్, స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు రాజీవ్ గాంధీ, గ్రామ నాయకులు కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి కష్టాలు తీర్చేందుకు బోరు మంజూరు చేసిన ఎంపీ కడియం కావ్య

**ప్రజాపక్షం/తొర్రూరు:**మండలంలోని హరిపిరాల గ్రామ పరిధిలోని గద్దల కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారానికి వరంగల్ ఎంపీ కడియం కావ్య ఎంపీ నిధుల నుండి తాగునీటి కష్టాలను తీర్చేందుకు బోరు మంజూరు చేయడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, తొర్రూరు వ్యవసాయ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి సహకారంతో, మండల అధ్యక్షుడు సుంచ సంతోశ్ బోర్‌ను ప్రారంభించారు. హరిపిరాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజల తరపున, కాంగ్రెస్ పార్టీ నాయకత్వం తరపున ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఇప్పటికే కెటాయించిన నిధులతో జరుగుతున్న వివిధ పనులు కూడా త్వరలోనే పూర్తవుతాయని నాయకులు వెల్లడించారు. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న పలు పనులను త్వరగా పూర్తి చేసే బాధ్యతను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు.

## రైతుల కోసం అదనపు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

### సిపియం ఏరియా కమిటి కార్యదర్శి నక్క సైదులు డిమాండ్



**ప్రజాపక్షం/గూడూరు:**గూడూరు కొత్తగూడ గంగారం ప్రాంతాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని సిపియం ఏరియా కార్యదర్శి నక్క సైదులు కోరారు. సోమవారం వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని స్థానిక తహశిల్దార్‌కు సమర్పించారు.ఈసందర్భంగా సైదులు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులు మరియు ఇతర రైతులు ప్రధానంగా మొక్కజొన్న వరి పంటలను సాగు చేస్తున్నారని తెలిపారు.అయితే పంటలు పండించిన తర్వాత వాటిని విక్రయించేందుకు సరైన సదుపాయాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా వేసవి కాలంలో కొనుగోలు కేంద్రాల కొరత కారణంగా రైతుల తమ ఉత్పత్తిని తక్కువ ధరలకు అమ్ముకునే పరిస్థితి ఏర్పాడుతోందని అన్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా ప్రభుత్వం పంటలను కొనుగోలు చేసి క్వింటాకు రూ 2730 (బోనస్‌తో కలిపి) చెల్లించేలా చర్యలు తాసుకోవాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద నీడ తాగునీరు మెడికల్ కీట్ వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు.రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకోని ప్రభుత్వం వెంటనే స్పందించి అదనపు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సైదులు కోరారు. ఈకార్యక్రమంలో నాయకలు మన్యం మల్లేష్ కోరంభాగ్య బంటు వేధన మన్నెం నారాయణ మల్లేబోయిన వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## గోవుల సంరక్షణ అందరి బాధ్యత




**ప్రజాపక్షం/తొర్రూరు :** గోవుల సంరక్షణ అందరి బాధ్యత అని వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్ కపుల్స్ తొర్రూరు అధ్యక్షుడు బిజ్జాల వెంకటరమణ అన్నారు. డివిజన్ కేంద్రంలోని శ్రీవేణుగోపాలస్వామి గోశాలకు వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్ కపుల్స్ తొర్రూరు అధ్యక్షులు బిజ్జాల వెంకటరమణ ఆధ్వర్యంలో రూ.లక్ష విరాళంగా సోమవారం అందజేశారు. గోశాల అవసరాల నిమిత్తం ట్రాక్టర్ కొనుగోలు కోసం సదరు మొత్తాన్ని వినియోగించనున్నారు. గోశాలలో రూ.లక్ష విరాళాన్ని వెంకటరమణ గోశాల అధ్యక్షులు దారం కుమారస్వామి వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ర అశోక్ రెడ్డికి అందజేశారు. గోశాల నిర్వాహకులు దాత వెంకటరమణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ గోవుల సంరక్షణకు పాటుపడుతున్న స్థానిక గశాలకు తోడ్పాటునందించాలనే సంకల్పంతో ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. ప్రకృతిలోని చెట్టు, రాయిరప్ప, పక్షులు, జంతువులు, మనకు అన్నీ పూజానీయాలే కాని అగ్రస్థానం గోవుదేనని అన్నారు. సర్వదేవతా స్వరూపమే గోవు అని, 33కోట్ల దేవతలకు నిలయం గోవు శరీరం అన్నది మన నమ్మకమన్నారు. ప్రతీ ఒక్కరూ గోవులను పూజించి గోమాత ఆశీస్సులను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐపీసీ ప్రొద్దుటూరి గౌరీశంకర్, వీడీజీ రామ ఉపేందర్, జెడ్‌సీ 3 శ్రవణ్‌కుమార్, వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్ కపుల్స్ ప్రధాన కార్యదర్శి నాళ్ల కృష్ణమూర్తి, కోశాధికారి కొండ్లె చంద్రయ్య, గోశాల ప్రధాన కార్యదర్శి నాళ్ల కృష్ణమూర్తి, కోశాధికారి దార నాగ శివప్రసాద్, భాస్కర్‌రెడ్డి, కె.నాగేంద్రాచారి, పి.వెంకటేశ్వర్లు, పి.రుద్రదేవ్, డి.ప్రభావతి, టి.కరుణశ్రీ, ఎన్.అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ చేసిన పీగిఎస్ బియ్యం స్వాధీనం

**ప్రజాపక్షం/గూడూరు:** మండలంలోని పోనుగోడుగ్రామంలో ప్రభుత్వ పౌర సరఫరాలకు సంబంధించిన పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచిన ఘటన వెలుగులోకి వచ్చింది.విశ్వసనీయ సమాచారం మేరకు గూడూరు పోలీసులు దాడి నిర్వహించగా గ్రామానికి ఓ ఇంటి ముందు ఉన్న పాడుబడిన షెడ్‌లో సుమారు 6.5 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం నిల్వ ఉంచినట్లు గుర్తించారు. పోలీసులు దర్యాప్తులో ఈబియ్యాన్ని పొనుగోడు గ్రామానికి చెందిన మేడి మల్లేశం (తండ్రి శంకయ్య) అక్రమంగా నిల్వ చేసినట్లు తెలిసింది. వెంటనే పోలీసులు బియ్యాన్ని స్వాధీనం చేసుకోని సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గిరిధర్‌రెడ్డి తెలిపారు. ఈఘటపై మరింత సమాచారం కోసం పోలీసులు ధర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ఘనంగా ఏపి సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/గూడూరు:**మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.కరోనా సమయంలో ఎన్టీఆర్ ట్రస్టు ఏర్పాటు చేసిన ఆక్సిజన్ ప్లాంట్ వద్ద ఈకార్యక్రమం జరిగింది. టిడిపి మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ కొండపల్లి రామచందర్‌రావు నాయకత్వంలో పార్టీ నాయకలు కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు.అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరన్న నాయక్‌తో కలిసి రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణి చేసి సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఈసందర్భంగా రామచందర్‌రావు మాట్లాడుతూ కరోనా సంక్షోభ సమయంలో మహబూబాబాద్ వంటి గిరిజన ప్రాంతాల్లో ఆక్సిజన్ కొరత తీవ్రంగా ఉన్న వేళ అధికారంలో లేకపోయినా సుమారు రూ 50లక్షల వ్యయంతో ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు చేయించడం చంద్రబాబు దూరదృష్టికి నిదర్శనమని అన్నారు.ప్రజల కష్టాలను అర్థం చేసుకోని సహాయం చేసిన నాయకుడిగా ఆయన ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు.చంద్రబాబు ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షు కలిగి ఉండాలని కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.భూక్య సునీత మంగిలాల్ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్టాల ప్రజల మనుసుల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడిగా చంద్రబాబును అభివర్ధిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో టిడీపీ మాజీ రాష్ట్ర కార్యదర్శి సుతరపు వెంకటనారాయణ మాజీ పార్లమెంట్ అధికారి ప్రతినిధి ప్రేమ్‌చంద్ వ్యాస్ హరికిషన్ శ్రీను (మహబూబాబాద్ ) గూడూరు మండల పార్టీ అధ్యక్షుడు మాజీ అధ్యక్షులు నాయిని నరేందర్ నాయకులు సాంబయ్య సాయి సదానందం కాంపాటి శంకర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహంను అత్యుత్తమంగా తీర్చిదిద్దాలి



**ప్రజాపక్షం/నర్సింహులపేట:**మండలంలోని మోడల్ స్కూల్ వసతి గృహంను అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని,స్టూడెంట్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోపో అధికారులకు సూచించారు.ప్రజాపాలన 99ప్రణాళికలో భాగంగా మండలంలోని మోడల్ స్కూల్ వసతి గృహంను అధికారులతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా వసతి గృహంలోని గదులను పరిశీలించారు.విద్యా బోధన,హస్టల్ పరిశుభ్రతకు తీసుకుంటున్న చర్యల గురించి అడిగితెలుసుకున్నారు.ప్రభుత్వం స్టూడెంట్ల సంక్షేమం కోసం వసతి గృహలను మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు.స్టూడెంట్లను ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని ,వసతి గృహల్లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలన్నారు.స్కూల్లో సప్లమేంటరీ పరీక్షలకు సిద్ధమవుతున్న స్టూడెంటతో మాట్లాడి పరీక్షల్లో మంచి మార్కులు సాదించాలని చెప్పారు.రాబోయే అకాడమిక్ ఇయర్ నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఆయన వెంట మండల ప్రత్యేక అధికారి శ్రీమన్నారాయణ,ఎంపీడీవో రాధిక,ఎంపీవో కిన్నెర యాకయ్య స్కూల్ ప్రిన్స్‌పాల్ ఆనంద్ కృష్ణ ఉన్నారు.

## ప్రజల అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**ప్రజాపక్షం/మెదక్ :** ప్రజావాణిలో వివిధ సమస్యలతో వచ్చే ప్రజల అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య తో కలిసి జిల్లా కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించి, పరిశీలించారు. ఈ సందర్భంగా (74) అర్జీలను కలెక్టర్ ప్రతిమా సింగ్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు కేటాయిస్తూ, ప్రజా సమస్యల పై తగిన చర్యలు తీసుకొని, త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా ప్రజావాణి నిర్వహించినట్లు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన పెద్దకోల రాములుకు సన్మానం

**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండల కేంద్రమైన శివ్వంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసిన సభా కోఆర్డినేటర్ పెద్దకోల రాములు ఉద్యోగ విరమణ కార్యక్రమం నిర్వహించగా స్థానిక సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్, ఉపసర్పంచ్ ఇసుగారి మల్లేశంలు హాజరై ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు కముటయ్యగారి మల్లేశ్వరినర్సింలు, పెద్దగోని శ్రీనివాస్‌గౌడ్, పెద్ద కోళ్ల విక్రం, కొడకంచి స్వాతిగణేష్‌గౌడ్, కోవూరి యాదగిరి, రెడ్డిపల్లి స్వరూప అశోక్, కోళ్ల కిషన్, గ్రామకమిటి అధ్యక్షులు లక్ష్మి నర్సయ్య, బాసంపల్లి రామాగౌడ్, దొంతి లక్ష్మి కాంతరావు, దొడ్ల అశోక్, హెచ్, సహ ఉద్యోగులు, ఉన్నారు.

## బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసిన ఎం.పి.డి.ఓ వేణుగోపాల్

**ప్రజాపక్షం/కొండాపూర్ :** ప్రజాపాలన ప్రగతి ప్రణాలిక కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కొండాపూర్ మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామంలోని షెడ్యూల్ కులాల భాలికల వసతి గృహాన్ని కొండాపూర్ ఎం.పి.డి.ఓ వేణుగోపాల్ సోమవారం తనిఖీ చేశారు. హాస్టల్ లోని కిచన్ స్టోర్ రూమ్, ,టాయిలెట్స్ విద్యార్థులకు అందించే సన్న బియ్యం ఆహారాన్ని పరిశీలించారు. హాస్టల్లో విద్యార్థులకు అందించే పౌష్టికాహారం తో పాటు అన్ని సదుపాయాలు భాగున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇదే తరహాలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని ,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హాస్టల్ సిబ్బందికి సూచించారు.

## ప్రజావాణిలో వచ్చిన వినతులను త్వరితగతిన పరిష్కరిచాలి

**ప్రజాపక్షం/సంగారెడ్డి:**ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలను త్వరితగతిన పరిష్కరించడంపై ఆయా అధికారులు దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ పాండు అన్నారు. సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ఆర్జీదారుల నుండి అడిషనల్ కలెక్టర్ పాండు ,సబ్ కలెక్టర్ ఉమా హారతి తో కలిసి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఆయా అధికారులకు అందజేసి సకాలంలో పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆదేశించారు . ప్రజాసమస్యలపై ఆయా శాఖల అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రజావాణికి మొత్తం 31 పిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు రెవెన్యూ డివిజన్ అధికారులు మున్సిపల్ కమీషనర్లు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా బసవేశ్వరునీ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:**మండల పరిధిలోని ఆయా గ్రామాలలో 893వ బసవ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రజా ప్రతినిధులు, యువజన సంఘాల తదితరుల ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే మండల పరిధిలోని వెంకట్రావుపేట్ గ్రామంలో సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బసవ జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాత్మ బసవేశ్వరుని ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. కుల మతాలకు అతీతంగా సమాజాభివృద్ధికి కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. బసవేశ్వరుడు సాంప్రదాయక సమాజంలో కులమత భేదాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప మహానుభావుడని పేర్కొన్నారు. మానవతా విలువలను ఆచరణలో పెట్టడం ద్వారా మహనీయుడు ఆశయాలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. కష్టపడి పని చేయడమే కాయకమే కైలాసం అనే సూక్తి నిజమైన దేశభక్తి అని బసవన్న సందేశం నేటికీ ఆయన బోధనలు చాటి చెప్పుందని కొనియాడారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలో బసవేశ్వరుని జయంతి వేడుకలు యూత్ నాయకులు వైభవంగా జరిపారు. ఈ సందర్భంగా బసవేశ్వరుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు బత్తుల సురేష్, బాగిలి సంగమేశ్వర్, జంగం శ్రీకాంత్, బసప్ప, కుంబారి వీరేశం, బిచుక బసవరాజ్, మురళి, బాగిలి రమేష్, నాగిశెట్టి,ముచ్చుల సింధు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు లేకుండా ధాన్యం కొనుగోలు జరగాలి



**ప్రజాపక్షం/కొల్చారం :** ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు సమస్యలు తలెత్తకుండా కొనుగోలు జరగాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మండల పరిధిలోని వరిగుంతం, సంగాయిపేట, రంగంపేట, పైతర గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళారుల నుంచి రైతులను కాపాడేందుకు కొనుగోలు కేంద్రాలు పనిచేస్తున్నాయన్నారు. సీజన్ లో అధికారులందరూ సమన్వయంతో ఉండి రైతులకు సమస్యలు లేకుండా తూకం వేయాలన్నారు. అవసరమైతే మా సహకారం తీసుకోవాలన్నారు. సంగాయిపేటలో రైతు సంఘం బిల్డింగ్ మంజూరు చేయించడం జరిగిందని, అలాగే ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి తన నిధులనుంచి ఎనిమిది లక్షలు మంజూరు చేశారని పనులు పూర్తి చేయాలని సూచించారు. జోగిపేటమెదక్ రోడ్డు విస్తరనకు నిధులు మంజూరు అయ్యాయని, టెండర్ ప్రక్రియ సాగుతుందన్నారు. అనంతరం పైతర కోనాపూర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ చేశారు. అలాగే నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లను రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ చారి, ఎంపీడిఓ రఫిక్ ఉన్నిసా, ఆర్ ఐ శ్రీవిద్య, ఏఈఓలు రాజశేఖర్, రోజు, అంబిక, మండల అధ్యక్షుడు గౌరీ శంకర్ గుప్తా, సంతోష్ రావు, మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు, పైతర సర్పంచ్ రవితేజ రెడ్డి, సర్పంచులు యోహాన్, పుర్ర కాంతమ్మ ఉషయ్య, అరిగే స్వర్ణలత, విజయ్ కుమార్, మోత్కు నిర్మల మల్లేశం, దోడ్డ ఆంజనేయులు తో పాటు సీనియర్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



**ప్రజాపక్షం/కౌడిపల్లి:**మినీ గురుకులం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని స్థానిక సర్పంచ్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్ సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సంక్షేమ వారోత్సవాల్లో నేపథ్యంలో మొదటి రోజున సంక్షేమ పాఠశాలలు, వసతి గృహాల వంట గదులు, పరిసరాలు, పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, ఆహార నాణ్యతపై అవగాహన కింద సోమవారం మండల కేంద్రం లోని మినీ గురుకుల వసతి గృహాన్ని కౌడిపల్లి సర్పంచ్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణ గౌడ్ వసతి గృహం లోని అన్ని గదులను పరిశీలించి మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఇలాగే ప్రతిరోజు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మినీ గురుకులం ఇంచార్జ్ ప్రిన్సిపల్ ఫణికుమార్, మారోని, మాధవి, శోభారాణి ,ప్రమీల, వైష్ణవి సరోజ, లలిత, కవిత ,శైలజ, మాధవి, వార్డు సభ్యులు దేవేందర్, రమేష్ నాయక్, నాయకులు సత్యనారాయణ గౌడ్, రాగుల భూమయ్య పటేల్ ,దర్జీ రమేష్ ,అశోక్ నాయి, తదితరులు పాల్గొన్నారు.

## జొన్నల కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలి



**ప్రజాపక్షం/కొండాపూర్:**జొన్నల కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేసి ఎకరానికి 20 క్వింటాల చొప్పున జొన్నలను కొనుగోలు చేయాలని ,ఆకాల వర్షాల వల్ల ,వడగళ్ల వానవల్ల చేతికి వచ్చిన వరి దాన్యం పంట తీవ్రంగా దెబ్బతిన్నందున రైతులకు నష్టపరిహారం చెల్లించాలని , అదే విధంగా ప్రభుత్వం కొనుగోలు చేసిన శనగలకు వెంటనే బిల్లులు చెల్లించాలని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రదాన కార్యదర్శి రామకృష్ణ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుకృష్ణారెడ్డి ఉపాధ్యక్షులు ,నరసింహారెడి , యాదగిరి రెడ్డి, సలహాదారు , మురళిధర్‌రెడ్డి, నరసింహారెడ్డి, వీరన్నపటేల్ సంగారెడ్డి, సదాశివపేట మండల అధ్యక్షులు మొగులయ్య, రాజశేఖర్ రెడ్డి సంగారెడ్డి పట్టణ అధ్యక్షులు అల్లం రెడ్డి, జిల్లా యువ ప్రముఖ్ మనోహర్‌రెడ్డి, మల్లారెడ్డి, నారాయణఖేడ్ డివిజన్ భాద్యులు కరణం రాజు, సురేందర్‌రెడ్డి, నవాజ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 2వ విడత రైతుభరోసా నిధుల విడుదల

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:**2వ విడత రైతు భరోసా నిధుల విడుదల కొరకు రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా, కాటారం మండలం, నష్టూర్పల్లి గ్రామం నుండి రైతులకు రైతుభరోసా నిధులను సోమవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమం మండలంలో అల్లాదుర్గం, చేవెళ్ల మరియు గడి పెద్దాపూర్ రైతు వేదికలలో దృశ్య శ్రవణ మాధ్యమం (వీడియో కాన్ఫరెన్స్) ద్వారా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి రాజేష్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు నవీన్ కుమార్, అమృత్ , విట్టల్ రావు, రాజు వివిధ సర్పంచులు ప్రజాప్రతినిధులు గ్రామల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జనగణన విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/కౌడిపల్లి:**2027 డిజిటల్ జనగణన అని జిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్ అన్నారు. జిల్లా పరిషత్ పాఠశాలలో ఎన్యుమరేటర్ సూపర్వైజర్లకు జనగణ2027 నిర్వహణలో భాగంగా మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ప్రతిమ సింగ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్యుమరేటర్స్ సూపర్వైజర్లకు దిశా నిర్దేశం చేశారు. శిక్షణలో ప్రతి అంశాన్ని అవగాహన కల్పించుకోవాలన్నారు ఈ శిక్షణ మూడు రోజులు పాటు కొనసాగుతుందని ప్రశ్నలు సమాధానాల రూపంలో జనగణనకు సంబంధించివారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో రామకృష్ణ సంబంధిత ఎనిమరేటర్స్ సూపర్వైజర్స్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట :** మండల పరిధిలోని బూర్గుపలి గ్రామానికి చెందిన అనిల్ బ్రదర్స్ నూతన పెట్రోల్ బంక్‌ను కోలపల్లిలో నారాయణఖేడ్ నియోజకవర్గ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి సోమవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే వెంట గ్రామ సర్పంచ్ పెరుమాళ్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సర్పంచ్ లు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ఏ.ఐ.ఎం.ఐ.ఎం వినతి

**ప్రజాపక్షం/కొండాపూర్ :** అనంత్ సాగర్ అంగన్వాడి నాలుగో సెంటర్లో టీచర్ పోస్టులు భర్తీ చేయాలని టీచర్ లే బాలింతలు ,చిన్నారులకు ,గర్భిణీ స్త్రీలకు పోహకాహారం సమయానికి అందచడం లేదని ఎంఐఎంఐఎం పార్టీ గ్రామ అధ్యక్షుడు అజీమోద్దీన్ అన్నారు. సోమవారం కొండాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో అనంతసాగర్ నాలుగో సెంటర్లో టీచర్లు మూడో సెంటర్ భవనాన్ని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల భవనంలోకి మార్చాలని ఎంఐఎం ఎం పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ అశోక్ కు వినతి పత్రం అందజేశారు. అంగన్వాడి మూడవ సెంటర్ స్థానిక కాలనీలో కాకుండా కిలోమీటర్ దూరంలో అంగన్వాడీ కేంద్రం ఉండడంతో చిన్నారులు బాలింతలు జిల్లా పరిషత్ బాలికలు ఉన్నత పాఠశాలలో అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేయాలని లేని యెడల నూతనంగా భవనాన్ని నిర్మించాలని కోరామని ఎంఐఎంఐఎం అధ్యక్షుడు అజీమోద్దీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ మహమూద్, సమీర్, మహబూబ్ అలీ, వసీమ్, సిద్దాం తదితరులు పాల్గొన్నారు.

## సమసమాజీనికి మార్గదర్శి బసవేశ్వరుడు

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** సమసమాజినికి మార్గదర్శి బసవేశ్వరుడు సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. బసవ జయంతి సందర్భంగా సంగారెడ్డి లోని బైపాస్ వద్ద ఉన్న బసవేశ్వర విగ్రహానికి ఎమ్మెల్యే పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా విద్యుత్ కార్యాలయం ఎదుట ఉన్న బసవేశ్వర విగ్రహానికి కూడా పూల మాల వేసి గౌరవ నివాళులు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమానత్వం, సామాజిక న్యాయం, మహిళలకు గౌరవ స్థానం కల్పించడం వంటి మహోన్నత సిద్ధాంతాలతో సమ సమాజ స్థాపనకు కృషి చేసిన మహనీయుడు శ్రీ బసవేశ్వరుడని పేర్కొన్నారు. కుల వివక్షను నిర్మూలించి సమాన హక్కుల కోసం పోరాడిన మహనీయుడుగి ఆయన బసవేశ్వరుడిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విజేందర్‌రెడ్డి, రామప్ప, జిల్లా అధికారి జగదీష్, నర్సింలు, నాగరాజ్ గౌడ్, మాజీ కౌన్సిలర్ విష్ణు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో పారిశుద్ధ్యం, నాణ్యమైన భోజనంపై ప్రత్యేక దృష్టి-కలెక్టర్

**ప్రజాపక్షం/జనగామ:** పాఠశాలలో పారిశుద్ధ్యం, నాణ్యమైన భోజనంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం నుంచి సంక్షేమ వారో త్సవాల నేపథ్యంలో మొదటి రోజున సంక్షేమ పాఠశాలలు, వసతి గృహాల వంట గదులు, పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, ఇతర వాటిపై జిల్లా కేంద్రంలో గల మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల బాలుర పాఠశాలను కలెక్టర్ సందర్శించి ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీలో అధికారులు సైదయ్య, రాజ్‌కుమార్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ వసతి గృహాన్ని సందర్శించిన తహసీల్దార్

**ప్రజాపక్షం/బెజ్జంకి:** మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహన్ని జిల్లా కలెక్టర్ కె.హైమావతి ఆదేశాల మేరకు సోమవారం ఎస్సీ వసతి గృహన్ని తహశీల్దార్ శ్రీకాంత్,బీసి వసతి గృహన్ని ఎంపిడివో ప్రవీణ్‌లు సందర్శించారు. ఈ సంధర్భంగా వసతి గృహంలోని పరిసరాలను వసతులను పరిశీలించారు.విద్యార్థులకు మెను ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు.

## గాగిల్లాపూర్‌లో పోచమ్మ తల్లి విగ్రహ పునఃప్రతిష్ట..

**ప్రజాపక్షం/బెజ్జంకి:** మండల పరిధిలోని గాగిళ్లాపూర్ గ్రామంలో సోమవారం గ్రామ దేవతైన పోచమ్మ తల్లి విగ్రహన్ని పునఃప్రతిష్టను గ్రామస్తుల ఆధ్వర్యంలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎంఎల్ఏ డా. కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హజరుకాగా సర్పంచ్ ఎర్రల జానకి రాజు, ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.అనంతరం అమ్మవారిని దర్శించుకోని పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మెన్ పులి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి, ప్రభాకర్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌పిజి అత్యవసర పరిస్థితుల నిర్వహణపై మాక్ డ్రిల్

**ప్రజాపక్షం/కమలాపూర్:** తెలంగాణ ఫ్యాక్టరీల శాఖ ఆదేశాల మేరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా హెచ్‌పిసిఎల్ కమలాపూర్ ప్లాంట్ లో ఎల్‌పిజి అత్యవసర పరిస్థితుల నిర్వహణ పై మాక్ డ్రిల్ విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... అత్యవసర పరిస్థితుల్లో స్పందన, సమన్వయం, భద్రతా చర్యలను పరిక్షించడం ఈ డ్రిల్ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమం హెచ్‌పిసిఎల్ కమలాపూర్ ప్లాంట్ టీమ్, ఆర్‌సి ప్రతాప్, ప్లాంట్ మేనేజర్ అభివ్ పాండే, సేఫ్టీ ఆఫీసర్ బాచలి తిరుపతి, డిప్యూటి చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఎం. వెంకన్న సమక్షంలో నిర్వహించారు. కమలాపూర్ ఎస్ఐ మధు, ఫైర్ ఆఫీసర్ దిలీప్, హన్మకొండ ఫైర్ బ్రిగేడ్, కమలాపూర్ పోలీస్ శాఖ, కమలాపూర్, పంగిడిపల్లి సర్పంచులు పాల్గొన్నారు.

## పొద్దు తిరుగుడు పంటను తక్షనమే కొనుగోలు చేయాలి

### సిపిఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్



**ప్రజాపక్షం/బెజ్జంకి:** పొద్దు తిరుగుడు పంటను తక్షనమే కొనుగోలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో సిపిఎం బృందం పర్యటించి రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సిద్దిపేట జిల్లాకు కేటాయించిన కోటా పూర్తయిందని కొనుగోలు నిలిపి వేయడంతో రైతులు తీవ్ర అందోళన చేందుతున్నారని అన్నారు.మండలంలోని ఆయా గ్రామాల్లో రైతులు వందల ఎకరాల్లో పొద్దు తిరుగుడు పంటను సాగు చేశారని పెద్ద మొత్తంలో పంట కోత దశలో ఉందని ప్రస్తుతానికి కొంత మేరకు మాత్రమే మార్కెట్‌కు తసుకొచ్చారని అన్నారు.వెంటనే సంబంధిత జిల్లా అధికారులు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి పొద్దు తిరుగుడు రైతుల సమస్యలను తీసుకెళ్ళి తక్షనమే కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకునేందుకు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సంఘ ఎల్లయ్య, బోనగిరి లింగం,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సదస్సును విజయవంతం చేయండి

### టిపిటిఎఫ్ అధ్యక్షులు సత్యనారాయణ



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** తెలంగాణ ప్రోగ్రెస్ టీచర్స్ ఫేడరేషన్(టిపిటిఎఫ్) ఆధ్వర్యంలో ఎప్రిల్ 20న నిర్వహించనున్న విద్యా సదస్సును విజయవంతం చేయాలని జగదేవ్‌పూర్ మండల అధ్యక్షులు సత్తయ్య పిలుపునిచ్చారు. సోమవారం జగదేవ్‌పూర్‌లో ఎంఈఒతో కలిసి కరపత్రం, వాల్‌పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎప్రిల్ 20న హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు, వాద్యాభిమానులు అధిక సంఖ్యలో సజరై సదస్సును విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. సమర శిలత త్వాన్ని చాటుకుందాంవిద్యా సమానత్వం సాధిద్దాం అనే నినాదంతో ఈ సదస్సు జరుగుతుందన్నారు. విద్యారంగ సమస్యలతో పాటు సామాజిక సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయులు నిరంతరం పోరాటాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి నాణ్యమైన, ఉచిత, సమాన విద్య అందించడం ప్రభుత్వ బాధ్యత అని,కామన్ స్కూల్ విధానం అమలు చేయాల్సిన అవసరం ఉందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ కె. నవీన్ నికోల ఐఏఎస్, ప్రొఫెసర్ కొదండరాం పాల్గొంటారని తెలిపారు.

## రైతు కష్టానికి గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

### ధూల్మిట్ట సర్పంచ్ గునుకుల లీల జగన్‌మోహన్ రెడ్డి



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ భరోసా ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారనే రైతులు పండించిన చివరి గింజ వరకు వడ్ల కొనుగోలు చేస్తారని ధూల్మిట్ట తహశీల్దార్ ఎర్రోళ్ల శ్యామ్, ధూల్మిట్ట గ్రామ సర్పంచ్ గునుకుల లీలా జగన్‌మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ తుషాలపురం రాజు అన్నారు. సోమవారం ధూల్మిట్ట గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గ్రామ రైతులతో పాటుగా నాయకులతో కలసి సర్పంచ్ లీలా జగన్‌మోహన్ రెడ్డి, మరియు తహశీల్దార్ ఎర్రోళ్ల శ్యామ్‌లు ప్రారంభించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ, దలారులతో నష్టం పోతున్న రైతులకు, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేద్రాలు ద్వార అమ్ముకొవడంతో లాభాలు పోందవచ్చని తెలిపారు. ఊరూరా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తూ, రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, సామాన్య రైతులకు ప్రభుత్వం అంధించే ఫలాలను పూర్తి స్థాయిలో అందేవిధంగా కృషిచేస్తామని వారుఅన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మద్దూరు మండల రైతు సహకార సంఘం మాజీ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ ధూల్మిట్ట గ్రామశాఖ అధ్యక్షులు స్వర్గం లక్ష్మయ్య, ధూల్మిట్ట మండల శాఖ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి. రఫి, కాగ్రెస్ పార్టీ ధూల్మిట్ట గ్రామ శాఖ అధ్యక్షులు చెప్యాల అనిల్ గౌడ్, గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు ఆలేటి లత లక్ష్మారెడ్డి, మన్నే కవిత రాజేందర్‌తో పాటుగా ధూల్మిట్ట మండల కాంగ్రెస్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మరియూ యూత్ నాయకులు, సోసైటి, ఐకెపి అధికారులు, వార్డు సభ్యులతో పాటుగా రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బసవేశ్వర సేవలు స్ఫూర్తిదాయకం



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** శ్రీ మహాత్మ బసవేశ్వర సేవలు నేటి సమాజానికి స్పూర్తిదాయకమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కొనియాడారు. శ్రీ మహాత్మ బసవేశ్వర 892వ యంతి కార్యక్రమాన్ని సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై, మహాత్మ బసవేశ్వర జీవితం, సూత్రాలు, సమానత్వం, సామాజిక న్యాయం పై చేసిన కృషిని కొనియాడారు. సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి ఆయన చూపిన మార్గం స్పూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహాత్మ బసవేశ్వర చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆయన ఆశయాలను కొనసాగించేందుకు కట్టుబడి పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, బిసి సంక్షేమ అధికారి ఇందిర, సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి క్రాంతి కిరణ్ బీసీ సంఘాల ప్రతినిధులు కంపాటి రాజయ్య, శ్రీనివాస్, రుద్ర శెట్టి యుగేందర్, మాటూరి మంజుల, శివ దర్శ నం, సతీష్ తదితరులు మరియు జిల్లాలోని వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలి-కలెక్టర్



**ప్రజాపక్షం/జనగామ:** ప్రజావాణిలో వివిధ సమస్యలతో వచ్చే ప్రజల ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్‌హాల్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జేసి బెన్షాలోమ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఫిర్యాదులను స్వీకరించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన 224 ఆర్జీలను స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు కెటాయిస్తూ ప్రజా సమస్యలపై తగిన చర్యలు తీసుకుని, త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు గోపిరాం, వెంకన్న, శ్రీనివాస్‌గౌడ్, డిఎంహెచ్ఒ మల్లిఖర్జున రావు, అధికారులు నరసింహ, అనిత పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి



### సర్పంచ్ బైర మానస రాజేందర్

**ప్రజాపక్షం/బెజ్జంకి:** ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ బైర మానస రాజేందర్ అన్నారు. ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారానయణ ఆదేశాల మేరకు సోమవారం మండల పరిధి లోని దాచారం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో విక్రయించి కనీస మద్దతును పొందాలని అన్నారు.వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఉపాధి హామీ పనుల కింద గ్రామంలోని దయ్యాల కుంట చెరువు ఫీడర్ చానల్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి, ఎఎంపి వైస్ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ దీటి బాల్‌నర్సు, వార్డు సభ్యులు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జగదేవ్‌పూర్‌లో చలి వేంద్రం ప్రారంభం




**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** మండల కేంద్రమైన జగదేవ్‌పూర్‌లో మహిళ కాంగ్రెస్ నాయకురాలు ఇమ్మడి శివలక్ష్మి జహంగీర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను డిసిసి అధ్యక్షులు అంక్షరెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ నరేందర్‌రెడ్డి, పార్టీ అధ్యక్షులు రవీందర్‌రడ్డి,స్థానిక సర్పంచ్ పనగట్ల శ్రీనివాస్‌గౌడ్, సాన్థిక నాయకులు నర్సింహారెడ్డి, అమర రాము, దయాకర్‌రెడ్డి, హన్మంతరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మల్లేశం, ఆంజనేయులు, నర్సింలు,కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.